ANDHRA PRADESH EDITION SUNDAY 7 MAY 2023 CHAITHANYA RATHAM

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఇదీ సామాజిక న్యాయం అంటే..







# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

అన్నదాతలు కష్టాలలో వుంటే సీఎం వచ్చి పరామర్శించాల్సిన బాధ్యత లేదా? సీఎం రాలేదు. మంత్రులు కదలలేదు. రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రజికి ఈ ప్రభుత్వం ఇన్సూరెన్స్ చెల్లించలేదు. అంటే పరిహారం అంతా ఈ ప్రభుత్వమే చెల్లించాలి.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# మళ్ళీ వస్తా .. నా పోరాటం చూపిస్తా

## ప్రభుత్వానికి చంద్రబాబు హెచ్చరిక

**అకాల వర్షానికి దెబ్బతిన్న పంటపొలాల సందర్శన**

**ఏపిలో దళారుల రాజ్యం**

**ఆర్బికే వ్యవస్థ ఏమైంది?**

**ధాన్యం రైతులకు న్యాయం జరిగేవరకూ పోరాటం ఆగదు**

**8 నియోజకవర్గాల్లో పంటపొలాల సందర్శన**

**ఎకరాకు రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి**

రైతులు భయపడి ఆత్మహత్యలు చేసుకోవద్దు . మీకు అండగా నేనుంటా ప్రభుత్వంపై పోరాడదాం. 72 గంటల డెడ్ లైన్ అయ్యాక మళ్లీ నేను వస్తా. అప్పట్నుంచి పోరుబాటే. 72 గంటల తర్వాత నా

### పోరుబాట

9వ తేది తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు.
11 న జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రాలు
12న గోదావరి జిల్లాలలో 15 కి.మీల మేర చంద్రబాబు పాదయాత్ర.

పోరాటం ఎలా ఉంటుందో వైసీపీ ప్రభుత్వానికి చూపిస్తా అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. నిడదవోలు నియోజకవర్గం లోని కాట కోటేశ్వరం, సమిస్త్రిగూడెంలలో అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటపొలాలను చంద్రబాబు శనివారం సందర్శించారు. పంటపొలాలను పరిశీలించిన అనంతరం చంద్రబాబు రైతులను IIలో







# నిస్సహాయుల ఉసురు పోసుకోవడం పాపం జగన్ రెడ్డి!

ఒకరేమో వృద్ధుడు..మరొకరేమో దివ్యాంగురాలు..నిస్సహాయులు..వీళ్ల బతుకుకి ఆసరా అయిన పింఛను తీసేయడానికి మనసు ఎలా ఒప్పింది జగన్ మోహన్ రెడ్డి? కర్నూలు టౌన్‌లో ఈ నిస్సహాయులు నన్ను కలిసి తమ ఆవేదన వెళ్లగక్కారు. పింఛను పథకానికి నీ తండ్రి పేరు పెట్టుకుని లక్షలాది మంది వృద్ధులు దివ్యాంగులు. వితంతువుల పింఛన్లు తీసేసి ఉసురు పోసుకోవడం పాపం అనిపించడం లేదా?

**రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలంటూ జగన్ కొత్త కుట్ర: నక్కా ఆనందబాబు** VIలో

**జగన్ పాలనలో బీసీలకు అడుగడుగునా అన్యాయమే: కొల్లు రవీంద్ర** VIIలో



# తాడేపల్లి ప్యాలెస్‌కు తడిసిన ధాన్యం

## రైతులకు చంద్రబాబు పిలుపు



**72 గంటలలోగా ధాన్యం కొనుగోలు చేయకపోతే సిఎం ఇంటి వద్దకు ధాన్యం**

ధాన్యాన్ని పారబోయవద్దు అని రైతులకు విజ్ఞప్తి

కేసులకు భయపడవద్దు.

**రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతా**

ఎస్ ముప్పవరంలో పంటపొలాల పరిశీలన అనంతరం రైతులకు చంద్రబాబు భరోసా IIలో

చైతన్యరథం
https://www.telugudesam.org/



అకాల వర్షాల కారణంగా అన్నదాత పూర్తిగా నష్టపోయి విలవిలాడుతుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణం. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడంలో చూపించే శ్రద్ధ రైతన్నలను ఆదుకోవడంలో చూపిస్తే బాగుంటుంది. – కిమిడి కళా వెంకటరావు, మాజీ మంత్రి

## "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో పాల్గొన్న కోళ్ల లలిత కుమారి





జామి మండలం, పావాడ, చింతాడ, కలగాడ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జామి మండల పావాడ సర్పంచ్ జాగరపు జోత్స్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాగరపు శ్రీను, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రతిష్ఠాకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంని నిర్వహించారు. గ్రామంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాన్ని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి శ్రీ కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ పాల్గొన్నారు. పావాడ గ్రామంలో ఉన్న మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామాల్లో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు గానీ, ఆర్థికంగానీ పూర్తిగా శూన్యం అని ఆమె అన్నారు. రాష్ట్రములో ఉన్న ప్రతీ ఒక్కరిపైన సగటున రెండు లక్షల రూపాయల ఆర్థిక భారం ఉన్నదని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనీ అత్యధిక అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జామి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గనీవాడ ఎర్నాయుడు,విశాఖ టీడీపీ పార్లమెంట్ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ, 10వ క్లస్టర్ కోఆర్డినేటర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి ,గుడిసి సన్యాసిరావు,వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కోటాన విజయ కుమార్, కోళ్ల రాము నాయుడు, అక్కిరెడ్డి వెంకటరమణ,నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు కాకినాడ సాయి కృష్ణ, గొర్రుపోటు రోహిణి కుమార్, టిఎన్ఎస్ఎఫ్ లక్కవరపుకోట మండల అధ్యక్షుడు సీముసిరి కొండలరావు, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు జామి మండలములోని వివిధ హెూదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పావాడ గ్రామ పెద్దలు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చారు



భోగాపురం మండలంలోని సవరవిల్లి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నపుడు పాదయాత్ర చేసిన జగన్ రెడ్డి మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చారు. గతంలో వివేకా హత్య కేసులో ఒకప్పటి ప్రతిపక్షనేత ఇప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్నికల సింపతీ కోసం వారి సొంత పేపర్‌లో నారా వారి రక్త చరిత్ర అని రాసారు. కానీ నేడు ఆ కేసు సిబిఐ దర్యాప్తు వేగవంత చేయడంతో ఢిల్లీ చుట్టూ కేసు మాఫీ కోసం తిరుగుతున్నారు. విమానశ్రయం భూసేకర సమయంలో వైసీపీ నాయకులు ఊరూరూ తిరిగి ఎయిర్ పోర్ట్ వద్దు అన్నారు. చంద్రబాబు శంకుస్థాపన చేసినప్పుడు ఆలా మాట్లాడిన వైసీపీ నాయకులు ఏ మొహం పెట్టుకొని శంకుస్థాపన చేస్తారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, గ్రామ టిడిపి అధ్యక్షులు పుర్ల అచ్చిబాబు, టిడిపి నాయకులు బర్ల గురుమూర్తి, చిల్ల రమణ రెడ్డి, మండల కార్యదర్శి మౌళి, తదితర నాయకులు కార్యకర్తకు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావం





రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, నిరుద్యోగులు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నార లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ప్రారంభించారని ఆయనకు సంఘీభావంగా అరకు నియోజకవర్గ అనంతగిరి మండలం బొర్ర జంక్షన్ నుండి టోకురు పంచాయతీ సీసగుడ గ్రామం వరకు సంఘీభావ పాదయాత్ర సివేరి అబ్రహం చేపట్టారు. అనంతరం టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సివేరి అబ్రహం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ తన పిలుపు మేరకు వేలాది మంది ప్రజలు తరలివచ్చినందుకు పాదాభివందనం. గత టీడీపీ ప్రభుత్వ హాయంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎటువంటి అభివృద్ధి జరగలేదని, నిత్యావసర ధరలు,డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ సామాన్యుడిపై మోయలేని భారం మోపుతుంది. గిరిజన గ్రామాల్లో నీటి పథకాలు మరమ్మతులకు గురైనా ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కోట్యాడ అప్పారావు, సమర్థి దొన్ను, సార రత్నకుమారి, సార దొన్ను, దేముడు, పాంగి సోనే, పుష్పనందం, కళరాజు, చందర్ రావు, కృష్ణా, చిరంజీవి, హుకుంపేట తెలుగు యువత అధ్యక్షుడు

## యువత మేలుకో గంజాయి మానుకో - గంజాయి వద్దు ఉద్యోగమే ముద్దు





గుంటూరు పశ్చిమ ప్రాంతంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు యువత మేలుకో గంజాయి మానుకో – గంజాయి వద్దు ఉద్యోగమే ముద్దు అంటూ తెలుగుయువత వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి బారి నుండి రక్షించాలని కోరుతూ గంజాయి అమ్మకం పైన ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని), మాజి మంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, గుంటూరు తూర్పు ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్, రాష్ట్ర జిల్లా నియోజక వర్గాల తెలుగుదేశం పార్టీ తెలుగుయువత నాయకులతో కలిసి నమూనా గంజాయి మొక్కలతో ప్రమాద హెచ్చరిక బోర్డులు ప్రదర్శిస్తూ పట్టభద్రుల వేషధారణలో గుంటూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి లాడ్జి సెంటర్ వరకు జిల్లా భారీ ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అన్ని రంగాలలో సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారు. నేడు ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు లేవు, యువత భవితను నిర్వీర్యం చేశారున్నారు. గత 4సం.లుగా రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చడం దారుణం దేశంలో గంజాయికి మూలకేంద్రం ఆంధ్రప్రదేశ్ అని అన్ని దిశలలో చాటిన ఘనుడు జగన్. వైసీపీ నేతల అండతోనే గంజాయి, నకిలీమద్యం, గుడుంబా వంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారనడంలో సందేహం లేదన్నారు. గుంటూరు పశ్చిమ టిడిపి ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ టీడీపీ హయాంలో మద్యం పట్టుకుంటే కరెంట్ షాక్ కొడుతోందని జగన్ పాదయాత్రలో అసత్య ప్రచారాలు చేసి నేడు జగన్ బ్రాండ్ పేరుతో పేదల రక్తాన్ని త్రాగుతున్నాడు. రాష్ట్రాన్ని గంజాయి హబ్‌గా మార్చి యువత భవిష్యత్ నిర్వీర్యం చేశారు. యువత మాదక ద్రవ్యాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారని భోగాపురం విమానాశ్రయం భూమిపూజ మరల చేయడానికి ముఖ్యమంత్రికి సిగ్గు అనిపించలేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి ముడుపులు అందితే దానిని స్వచ్ఛతగా భావించే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. గుంటూరు తూర్పు ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారపార్టీ నాయకులు అక్రమ గంజాయి కేసులలో, మట్కా గుట్కా హత్య కేసుల్లో అరెస్ట్ అవడం చూస్తుంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎలావున్నాయో అర్థం అవుతుందన్నారు. తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ తెదేపా హయాంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో, ఈస్ అఫ్ డూయింగ్ బిజినెస్ లో ఏపీని చంద్రబాబు దేశంలోనే మొదటి స్థానంలో ఉంచారన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో సైకో పాలనతో గంజాయి విచ్చలవిడిగా లభిస్తోంది. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఏపీలో ఉండటం బాధాకరం.

– నిమ్మకాయల చిన్నరాజప్ప, మాజీ ఉప ముఖ్యమంత్రి

# నాపంట మునిగింది పరిహారం ఇవ్వండి: గన్ని



గణపవరం మండలం మొయ్యేరు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు మునిగిన పంట పొలాలను తడిసిన ధాన్యం రాశులను పరిశీలించి నాపంట మునిగింది పరిహారం ఇవ్వండి, ఖర్మ ఖర్మ ఇదేమి ఖర్మ, అంటూ పోలాల మధ్యలో నిలబడి నినాదాలు చేస్తూ రైతులతో కలిసి నిరశన తెలియజేసిన ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మండల టిడిపి ప్రతినిధులు రైతులతో కలిసినిరశన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చూస్తున్నావా జగన్ రెడ్డి నీ మంత్రులు నీ శాసనసభ్యులు ప్రెస్ మీట్లు పెట్టి మాట్లాడుతున్న మాటలు ఏంటి ఇక్కడ క్షేత్ర స్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులు ఏమిటి ఒక్కసారి చూడు. నీ శాసనసభ్యులుగాని, నీ మంత్రులుగాని, అధికారులుగాని ఎవరైనా ఇప్పటివరకు రైతుల వద్దకు వచ్చారా అండగా ఉంటాం అధైర్య పడవద్దు అని ధైర్యం చెప్పారా అని ప్రశ్నించారు. ఇక్కడ మొయ్యేరులో 700 ఎకరాలు కోతకు వచ్చి ఉంటే నిన్న కురిసిన భారీ వర్షాలకు పంట కోయలేని పరిస్తితి. ఎన్నికల ముందు రైతులు అంటూదొంగ ఓదార్పు యాత్రలు చేశావు. ఇప్పుడేమయ్యింది. నీ అవసరం తీరిపోయిందా. చంద్రబాబు వస్తేనే అధికారులలోను ప్రజా ప్రతినిధులలోను కదలిక వచ్చింది. ధాన్యం హడావుడిగా కొన్నారు. ఈ పని 20 రోజుల ముందునుంచి చేస్తే ఇంత విపత్తు వచ్చేది కాదుగా. కేవలం నీ అసమర్ధత చేతగాని తనమే రైతులకు శాపాలు. సంచులు కావలసినన్ని ఇవ్వాలి. లారీ కిరాయి ప్రభుత్వమేకట్టలని ఆరోపించారు. రైతుల నష్టం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. 72 గంటలలో మీరు మొత్తం ధాన్యం సేకరించకపోతే 12వతేదిన రైతులతో కలిసి చంద్రబాబునాయుడు ఇక పోరుబాటే అని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో రైతులు, ఇందుకూరి రామకృష్ణం రాజు, యాళ్ళ సుబ్బారావు, కానుమిల్లి వెంకటేశ్వరరావు, ఉచ్చుల విజయ్ కుమార్, బలుసు శ్రీను, భీమవరపు ఏసురాజు, డిక వల్లి సత్యనారాయణ,దానయ్య, దూసనపూడి పుల్లయ్య నాయుడు, కరణం పెద్దిరాజు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దళితుల పరువు ,మర్యాదలు అనేవి మంటగలిసిపోతున్నాయి



అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎస్.సి.సెల్ సమావేశం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎస్.సి.సెల్ అధ్యక్షుడు ఈతకోట నాగేశ్వరావు అధ్యక్షతన అమలాపురంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్.సి.సెల్ అధ్యక్షుడు పొద్దోకు నారాయణరావు (బాలు), టీడీపీ ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, బత్తుల ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యంని చెంపేసి ,శవాన్ని డోర్ డెలివరీ చేసి దళితుల హృదయాలను గాయపరిచి, అవమానించడమే కాకుండా, రంపచోడవరం ఏజెన్సీలో గిరిజనుల హక్కులను ,సంపదను దోచుకుంటున్న ఎమ్మెల్సీ అనంతబాబును ఇటీవల జరిగిన స్థానిక మంత్రి పినిపే విశ్వరూప్ తన గృహప్రవేశానికి ఆహ్వానించి అతిథి మర్యాదలు చేయడం సిగ్గు చేటన్నారు. అమలాపురం లో దళితుల పరువు ,మర్యాదలు అనేవి మంటగలిసిపో తున్నాయి. దళిత జాతి అవమానాలు పడాల్సి వస్తుంది అని విమర్శించారు. అమలాపురం కేంద్రం లో నాటి జివి రమణయ్య, పొలమూరి బాలకృష్ణ, బొజ్జా అప్పలస్వామి, బొజ్జా తారకం వంటి దళిత ఉద్దండులు దళిత జాతి గౌరవాన్ని పెంచి పోషించారని అలాంటి దళిత జాతి కీర్తి ని విశ్వరూప్ కుటుంబం యొక్క రాజకీయ స్వార్థంతో అవమానాలు పడాల్సి వస్తుంది అని విమర్శించారు. ఈ కన్నీడి రమేష్, కుంచె వెంకన్నబాబు, నామా డి తారక్, ఆకుమర్తి రమేష్, ముత్తబత్తుల రమణ ,కుంచె రమేష్, ఐ టీడీపి కాట్రు శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

# కోతలు పూర్తి కాని పంటకు ఎకరానికి రూ.25,000/- నష్ట పరిహారం ఇవ్వాలి :నల్లమిల్లి



అనపర్తి మండలం అనపర్తి సావరంలో తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులను ఇబ్బందులు అడిగి తెలుసుకుంటున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి మండల నాయకులు, అనపర్తి సావరం గ్రామ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతలు పూర్తి అవ్వని పంటకు ఎకరానికి రూ.25,000/- నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దత్తుడు శ్రీను, సుధాకర్ రెడ్డి, వెంకటరామారెడ్డి, సూర్యప్రకాష్, సుబ్బారెడ్డి, బాసి, వెంకన్నబాబు, కర్రి శ్రీనివాసరెడ్డి, నాగమణి శ్రీనివాస్, భాస్కరరావు, బుజ్జి, నరాల శ్రీను, అనంత ప్రసాద్, పితాని సత్యనారాయణ, రమణ,సత్తిబాబు, సత్తిపండు, మండల, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.





తణుకు నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్విరామంగా పేదలకు అన్నదానం 200 రోజులు పూర్తి చేసుకుని వృద్దులు, అన్నార్తుల ఆకలి తీరుస్తున్న తణుకు అన్న కాంటీన్.

# రైతులను ఆదుకోవలంటూ డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి





అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం గురుంచి, తగిన నష్ట పరిహారం అందించాలి అని కోరుతూ జంగారెడ్డిగూడెం మండల డిప్యూటీ తహసీల్దార్ వారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ అకాల వర్షాలు పడి ధాన్యం, మొక్కజొన్న, అరటి,వేరుశనగ, మామిడి రైతులు నష్టపడిపోయారు పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న పంటలు కు ఏకరనికి 30 వేలు, మామిడి, అరటి వేరుశనగ పంట లకు 50 వేలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో రైతులకు బస్తాలు సరఫరా చేసి, ధాన్యం కొనుగోలు చేసి వుంటే, రైతులు ఈ విధంగా నష్ట పోయేవారు కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలికే ప్రసాదరావు, ఆకుమర్తి రామారావు, బొబ్బర రాజ్ పాల్ కుమార్, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, కుక్కల మాధవరావు, వందనపు రమణ, గొల్లమందల శ్రీను, లాగు సురేష్, జొన్నకూటి శ్రీను, తాళ్లూరి వెంకటేశ్వరరావు, శీలం రామచంద్రరావు, ఘంటా రామారావు, కొంచడా ఉమా ప్రసాద్, షేక్ పెంటు సాహెబ్ తిరుమలశెట్టి గంగరాజు, ఎస్ సుధాకర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యంతో కన్నీరు మున్నీరు అవుతున్న రైతు: గొల్లపల్లి



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు శివకోటి గ్రామంలో మొలకొచ్చిన ధాన్యం రాసులను మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు సందర్శించి రైతులను కలసి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల ఎకరాకు పదివేల రూపాయల చొప్పున పెట్టుబడులు పెట్టి రైతులు, కవుల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం తో రైతులకు సమయానికి ధాన్యం సంచులు ఇవ్వలేక పోయిందని, పండించిన ధాన్యాన్ని గోడౌన్ లకు తరలించడంలో ప్రభుత్వం విఫలమైనదని, రైతుల తరపున కట్టాల్సిన ఇన్సూరెన్స్ సొమ్ము ప్రభుత్వం కట్టకవడంతో నష్టపోయిన రైతులకు కనీసం ఇన్సూరెన్స్ అందజేయలేని పరిస్థితి కి ప్రభుత్వం దిగజారిపోయిందని అన్నారు. ఇప్పటికైనా మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, రైతు నష్టపోయిన దానికి నష్టపరిహారాన్ని ఇవ్వాలని మాజీమంత్రి గొల్లపల్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

> ఆహార, వాణిజ్య పంటలతో పాటు హార్టికల్చర్, కూరగాయలు కూడా అకాల వర్షాలకు బాగాదెబ్బతిన్నాయి. ప్రభుత్వం కాకిలెక్కలు పక్కనపెట్టి వర్షాలతో పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.
>
> – దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



# తాడేపల్లి పిల్లికి ఇక చుక్కలే..

## బట్టలిప్పి నిలబెడుతున్న చంద్రబాబు : దేవినేని ఉమ



అకాల వర్షాలకు పంటలు నష్టపోయి నష్టపోయిన రైతులను వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేసారు. ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలులో అకాల వర్షాలకు నేలకు ఒరిగిన వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కేసాము... రైతులకు నష్టపరిహారం చేసామంటూ తాడేపల్లి పిల్లి మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తున్నాడని అన్నారు. కానీ టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రెండురోజుల పర్యటనలో ప్రభుత్వం బట్టలు విప్పదీసి చూపిస్తున్నాడని దేవినేని ఉమ ఘాటు వ్యాఖ్యలు చేసారు. అకాల వర్షాలకు రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటనష్టం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం 60వేల ఎకరాల్లో రూ.34 కోట్ల విలువైన పంట మాత్రమే దెబ్బతిందంటూ తప్పుడు లెక్కలు చెబుతోందని అన్నారు. బాధిత రైతులకు సాయం చేయలేక అబద్దాలు చెబుతున్న ఈ దద్దమ్మ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ మంత్రి హెచ్చరించారు. సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి నానిన ధాన్యం రంగుమారి మొలకెత్తిందని ఉమ అన్నారు. ఇలా మైలవరం మార్కెట్ యార్డ్ లో తడిసిన ధాన్యం, బూజుపట్టిన మొక్కజొన్న చూపించినందుకు ఇద్దరు వీఆర్వో, ఇద్దరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్లపై... చూసినందుకు తనతో పాటు 13 మంది టిడిపి నాయకులపై కేసులు పెట్టారని తెలిపారు. ఇలా రైతుల బాధలు ప్రజలు చూపించినందుకు శాంతిభద్రతలకు విఘాతం కలిగించామంటూ 341, 143, 188 ఐపీసీ 143/3 2023 సెక్షన్ల కింద పోలీసులతో కేసులు పెట్టించారని అన్నారు. కానీ ఇలాంటి అక్రమ కేసులతో తమ గొంతు నొక్కలేరని దేవినేని ఉమ హెచ్చరించారు. వర్షాలతో పంటలు దెబ్బతిని బాధపడుతున్న అన్నదాతలను పరామర్శించి ధైర్యం చెప్పేందుకు చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తుంటే అడ్డుకోవాలని చూస్తున్నారని ఉమ ఆరోపించారు.దెబ్బతిన్న వరిపంట చూసేందుకు వెళుతుంటే అడ్డంగా బారీకేడ్లు పెడుతున్నారని మండిపడ్డారు. వారి అడ్డంకులను దాటుకున వెళ్లిమరీ చంద్రబాబు రైతుల బాధలు తెలుసుకుని భరోసా ఇస్తున్నారని ఉమ అన్నారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి టిడిపి సన్మానం

తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శావల దేవదత్ ఆధ్వర్యంలో శనివారం టీడీపీ కార్యాలయంలో తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంకురాత్రి జనార్ధనరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ తాళ్లూరు రామారావు, మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వెదురు వెంకట నర్సిరెడ్డి, కౌన్సిలర్ అబ్దుల్ హుస్సేన్, కౌన్సిలర్ నాళ్ళ సురేంద్ర, కౌన్సిలర్ జిడిమళ్ల సత్యవతి, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కామాల రామారావు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యోగాలులేక చెడు వ్యసనాలకు బానిసలవుతున్న యువత

పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు నిరుద్యోగ యువత ర్యాలీ శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెడన నియోజవర్గ ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్నివిధాల చెడు అలవాట్లకు బానిసలై నిరుద్యోగభృతి లేక, ఉద్యోగం లేక కుటుంబ పోషణకై చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారన్నారు. చేసి, జాబు క్యాలెండర్ లేక ఉద్యోగాలు ఇవ్వక వారి ఇంటి అవసరాలకు నిరుద్యోగభృతి ఇవ్వలేక, నిరుద్యోగులను ఈ వైసీపీ ప్రభుత్వం రోడ్డున పడేసిందని, దీంతో నిరుద్యోగులు డ్రగ్స్‌కు అలవాటు పడి మద్యానికి బానిసలవుతున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తడిచిన పంటను గిట్టుబాటు ధరకు కొనుకోలు చేయాలి

చేబ్రోలు మండలం నారా కోడూరు, గొడవర్రు గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంటను నష్టపోయి రైతులు విలవిలాడుతున్నారన్నారు. తడిచిన పంటలకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. టిడిపి తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, ఎంపీటీసీ-2 నత్తల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం**



అకాల వర్షాలతో ఆరుకాలం కష్టించి పండించిన పంట తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయి కన్నీళ్లు పెడుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించడం దారుణమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామంలో అకాల వర్షానికి తడిసి మొక్క మొలిచిన మొక్కజొన్న పంటను శనివారం పరిశీలించారు. తీవ్రంగా నష్టపోయిన రైతు రామకృష్ణ, ఇతర రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు కన్నీళ్లు పెడుతుంటే సీఎం జగన్మోహన్ రెడ్డి కనీసం రైతు పరామర్శ కైనా తాడేపల్లి కొంపవీడి రాకపోవడం దుర్మార్గమని, రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం సాగుతుందని విమర్శించారు. రైతుల కష్టాలు, కన్నీళ్లు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒకసారి ప్రారంభోత్సవాలు జరిగిన భోగాపురం ఎయిర్పోర్ట్ లాంటివి రెండోసారి శంకుస్థాపన చేయుటం సిగ్గుచేటు అన్నారు. మొక్కజొన్న పంట కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన వైసీపీ దళారులు రైతు కష్టాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. క్వింటా 2200కు కొనుగోలు చేస్తామని ప్రకటించి నేటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు వెంట 1500 ధర నిర్ణయించి దోచుకుంటున్నారన్నారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో 9 తుఫాన్లు వచ్చి రాష్ట్ర రైతాంగం వివిధ పంటల ద్వారా 20వేల కోర్టు నష్టపోయారని కనీసం ఐదు శాతం కూడా పరిహారం చెల్లించిన పాపాన పోలేదని అన్నారు. కోసిన పంటకు పరిహారం ఇవ్వమని ప్రకటించడం విడ్డూరమన్నారు. వర్షాలతో రైతుల తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలై ఆత్మహత్యల శరణమని రైతు రోధిస్తుంటే వైసిపి ప్రభుత్వంలో చలనం లేదని, రైతు ద్రోహి పాలనతో అనేక మంది రైతులు ఆత్మహత్యలకు గురయ్యారని అన్నారు. మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు అదుపులోకి తెస్తాం



విజయవాడ సెంట్రల్‌లోని ఇదేం ఖర్మ మన 59 డివిజన్‌కు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు డివిజన్ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలు తమతో చెప్పుకుంటున్నారన్నారు. వైసీపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు, కరెంటు చార్జీలు విపరీతంగా పెరిగాయన్నారు. 1500 వరకు వస్తుందని కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ప్రశ్నించారు. చెత్త మీద పన్నేసినటువంటి ఈ ప్రభుత్వం ప్రజలపై మరింత భారాన్ని మోపుతుందన్నారు. మరల రామరాజ్యం రావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యావసర సరుకుల ధరలను అదుపులోకి తెచ్చా ప్రజలకు అన్ని పథకాలు అన్నిటిని అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, బంగారు నాయుడు, జాన్ వలి, వేల్పుల రాజేష్, దివి ఉమామహేశ్వరరావు,ఫర్హీన్, లూర్దు రాజు,తదితర నాయకులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రాన్ని గంజాయి, మాదక ద్రవ్యాలకు అడ్డాగా సీఎం జగన్ మార్చేశారు. జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యకుండా నిర్లక్ష్యం దోరణి వ్యవహరిస్తున్న వైసిపి ప్రభుత్వం.

– సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

## జగన్ పాలనలో వరి వేసిన రైతులు ఉరివేసుకునే పరిస్థితి

- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు -



వేమూరులో పంట పొలాలు అకాల వర్షాల కారణంగా అతలాకుతలమైన అన్నదాతలను ఆదుకోవాలనే కనీస బాధ్యత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లేకపోవడం దారుణమని, మంత్రులు అధికారులు సైతం పంట నష్టంపై అవగాహన లేమితో మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది రోజులుగా అకాల వర్షాలకు పండించిన పంట పొలాల్లోనే తడిసిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నా నాయకులకు చీమకుట్టినట్లైనా లేదన్నారు. జగన్ పాలనలో వరి వేసిన రైతులు ఉరివేసుకునే పరిస్థితి వచ్చిందని, రైతులు తమ సమస్యలు, ధాన్యం అమ్మకంలో పడుతున్న ఇబ్బందులపై వీడియోలు, ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని పిలుపునిచ్చారు. వేమూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలను పరామర్శించి వివరాలు సేకరించారు. రైతు దగ్గర తడిచిన, మొక్కవచ్చిన, రంగు మారిన ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయాలని ఆనందబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇవ్వకపోతే నిరుద్యోగులు తరుముకుంటారు

- టిడిపి సిటీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి




ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకపోతే నిరుద్యోగులే సీఎం జగన్ నీ తరుముకునే రోజులు వస్తాయని టిడిపి నెల్లూరు సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు. పాలనను జగన్ పూర్తిగా పక్కన పెట్టేసి బాబాయి హత్య కేసులో తమ్ముడు కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మద్యం మత్తు వద్దు ఉద్యోగాలే ముద్దు అంటూ గాంధీ బొమ్మ నుంచి ఎఆర్‌సి వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యకుండా జగన్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో వచ్చిన పరిశ్రమలు జగన్ అవినీతి, వాటాలు చూసి పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయనీ వెల్లడించారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా 5 వేల రూపాయల వేతనంతో వలేంటీర్లను నియమించుకుంటు ఉన్నారని విమర్శించారు. కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదన్నారు.. వచ్చే ఆరు నెలల్లో టిడిపి ప్రభుత్వం రాబోతుందని తాము అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని కోటంరెడ్డి హామీ ఇచ్చారు. గడప గడపకు వెళ్లే మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు అడ్డుకుంటూ నిరసన తెలుపుతూ ఉన్నారని.. నిరుద్యోగులు కూడ వైసీపీ మంత్రులను తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. అబద్ధాలు చెబుతూ రాజకీయ పబ్బం గడుపుకునే అనిల్‌కి ఓటమి తప్పదు అని కోటంరెడ్డి ఆరోపించారు.

## ఏపీలో గంజాయి ఫుల్ ఉద్యోగాలు నిల్



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీలో గంజాయి విచ్చలవిడిగా లభిస్తోందని. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఏపీలో ఉండటం బాధాకరం. వైసీపీ పాలనలో గంజాయి ఫుల్ ఉద్యోగాలు నిల్ అంటూ నెల్లూరు సిటీ 47,48 డివిజన్‌లలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రైతు ఆత్మహత్యలు, నిరుద్యోగం, కల్తీ మద్యం, గంజాయి వంటి నాలుగు ప్రధాన సమస్యలు ప్రజల్ని పట్టిపిడిస్తున్నాయని అందుకు కారణం ఒక అసమర్థుడు రాష్ట్రాన్ని పరిపాలించడమేనన్నారు. విచ్చలవిడిగా అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ సామాన్య ప్రజల హక్కులు కాలరాస్తున్నారని అన్నారు.

## మద్యం మత్తు వద్దు - ఉద్యోగాలే ముద్దు తెలుగు యువత ర్యాలీ



మద్యం మత్తు వద్దు-ఉద్యోగాలే ముద్దు యువతకు ఉపాధి కావాలి నినాదంతో తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు మన యువనేత అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో రేపల్లె టీడీపీ కార్యాలయం నుంచి తాలూకా ఆఫీస్ ఎదురు గల అంబేద్కర్ విగ్రహం వరకు యువత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు ఉప్పాలసాంబశివరావు రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాజారామ్(రాము), రేపల్లె పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు దేవగిరి రవిశంకర్, రేపల్లె రూరల్ తెలుగు యువత అధ్యక్షుడు కమతం శివ, నిజాంపట్నం మండల తెలుగు యువత అధ్యక్షుడు యేమినేని నందీశ్వరరావు, తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ కమిటీల సభ్యులు, మండల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి నేతలపై అక్రమ కేసులు కొట్టివేత



అమరావతే రాజధానిగా కొనసాగాలని గత రెండేళ్ల క్రితం తాడిగడపలో చేపట్టిన కాగడాల ప్రదర్శనలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని పలువురు టిడిపి నాయకులు పై పెట్టిన అక్రమ కేసును కొట్టివేసినట్లు మాజీ ఎమ్మెల్సీ వై బి పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కేసులో మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు, తెదేపా పోలీట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ జెడ్పీ ఛైర్మన్ గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, నల్లగట్ల స్వామి దాసుగారు, తెదేపా నాయకులు వీరంకి గురుమూర్తి, అనుమోలు ప్రభాకర్, కుర్ర నరేంద్ర తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ధర్మో రక్షతి రక్షితః - ధర్మాన్ని మనం కాపాడితే ఆ ధర్మమే మనల్ని కాపాడుతుంది. అన్ని ప్రాంతాల, అన్ని వర్గాల వారికి అనుగుణంగా, అమరావతి రాజధానిగా చంద్రబాబు పెట్టడం జరిగిందని, దానికి అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్ కూడా అసెంబ్లీ సాక్షిగా ఆమోదం తెలిపి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ మాట మార్చి మూడు రాజధానులు అనడం సిగ్గుచేటన్నారు.

## వైసీపీ నేతలకు గడపగడపకు అవమానాలే

- వంగలపూడి అనిత



వైసీపీ నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏంటో మంత్రి ఉష శ్రీ చరణ్ చెప్పాలని రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గ్రామాల్లో నిజంగా అభివృద్ధి జరిగితే గడప గడపకు వెళ్లిన వైసీపీ నేతలపై ప్రజలు చెప్పు లెందుకు విసురుతున్నారు? పంచాయతీల నిధులు దారి మళ్లించడం తప్ప గ్రామాల్లో మీరు చేసిన అభివృద్ధి ఏంటి? కళ్యాణదుర్గంలో దళితుల భూములు గుంజుకున్న నీకు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక విలువ లేదు. దోచుకో, పంచుకో, తినుకో అనేది జగన్ రెడ్డి సిద్ధాంతం. తన అవలక్షణాలను ఎదుటి వారిపై రుద్దటంలో జగన్ సమర్థుడు. ఎన్నికలముందు స్టంట్లు వేయడం, బాబాయిని చంపి ఇంటి ముందు టెంట్ వేయడం వైసీపీకే అలవాటు.



రామచంద్రాపురం పంచాయితీలో కొత్తూరు గ్రామంలో జరుగుతున్న కొత్తూరు ప్రీమియర్ లీగ్ కే.పి ల్ క్రికెట్ టోర్నమెంట్ ను సందర్శించి క్రీడాకారులను కలుసుకున్న కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి గారు మరియు జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్యఈకార్యక్రమంలో ఆవుల రవీంద్ర, చంద్రశేఖర్, రవిచంద్ర రాము, సురేష్, జహీర్, సుమంత్, తదితులున్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

అకాల వర్షాలకు పండించిన పంట పొలాల్లోనే తడిసిపోవడంతో అన్నదాతలను ఆదుకోవాలనే కనీస బాధ్యత ముఖ్యమంత్రి జగన్ లేకపోవడం దారుణం.

- పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే





హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు గంజాయ్ వద్దు చదువు ముద్దు డ్రగ్స్ వద్దు జాబు ముద్దు అంటూ అంబేద్కర్ సర్కిల్ ముందు అర్ధ నగ్న ప్రదర్శన చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**గోపవరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి**

ప్రొద్దుటూరు రూరల్ మండలంలోని గోపవరం పరిధిలో టీడీపీ ఇంచార్జ్ డా. జి. వి ప్రవీణ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బచ్చల పుల్లయ్య, యూనిట్ ఇంచార్జ్ సురేంద్ర నాథ్ రెడ్డి, మెరువా మూర్తి , ప్రతాప్ రెడ్డి సుబ్బారెడ్డి , భరత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, 14వ వార్డు మస్తాన్ గోలే, గోపవరం గౌస్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, శివ, పగిడాల కన్నయ్య, మహేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా, పెనుగొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే "బికె పార్థసారథి" ఆదేశాల మేరకు పరిగి మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి సూచనలు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని శ్రీరంగరాజు పల్లి గ్రామపంచాయతీలో నిర్వహించారు.



అసత్యపు ఆరోపణలు మానుకోండి మీపై వచ్చే అభియోగాలను అబద్దాలతో కప్పి పుచ్చుకోవడమే మీ పనా మీపై వస్తున్న విమర్శలకు వివరణ ఇచ్చుకోండి. మా పార్టీ పై బురద చల్లడం పద్ధతి కాదు. మీరు చెప్పే పొంతనలేని మాటలను ప్రజలు గమనిస్తున్నారు. ఒక నాయకుడంటే ఆదర్శంగా ఉండాలి. ప్రతిపక్షం పై దుమ్మెత్తి పోస్తే ప్రజలే బుద్ధి చెబుతారు, ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ నాయకులు.

## అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తున్నందుకే టిడిపి నాయకులపై అక్రమ కేసులు



వైసీపీ నాయకుల అవినీతి అక్రమాలపై ప్రశ్నించే తెదేపా నాయకులపైన అక్రమ కేసులు పెట్టి హింసించడం పాలనలో బాగమైనట్టుందని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ అన్నారు. ఎరమ్ముక్కపల్లి తెదేపా కేంద్ర కార్యాలయంలో తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్, యాదవ సాధికారత సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టిబోయిన సుబ్బారాయుడు, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బుర్రి రెడ్డెయ్య,తెలుగుయువత కడప నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ లతో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గము చక్రయపేట మండలం సురభి గ్రామంలో ఆరు రోజుల క్రితం తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేసి నాలుగురోజులు హింసించి వేధించి జైలుకు పంపడం చాలా దుర్మార్గమని పేర్కొన్నారు అలాగే మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మీద అధికారం అడ్డు పెట్టుకొని వైసీపీ నాయకులు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని దీని జిల్లా తెలుగుదేశం పార్టీ పూర్తిగా ఖండిస్తుందని తెలిపారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లు ఆరు నెలల్లో ముగిసే వైసీపీ ప్రభుత్వంలో ఇటువంటి దుర్మార్గాలు పెరిగిపోయాయని విమర్శించారు వైసీపీ నాయకులు తెదేపా నాయకుల మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎవరు భయపడే ప్రసక్తే లేదని హితవు పలికారు. విపరీత బుద్ధులు వినాశనం అనే దారిలో రెచ్చిపోయే వైసీపీ నాయకులు రాబోయే తెదేపా ప్రభుత్వంలో రెండింతలు మూల్యం చెల్లించుకుంటారని ఘాటుగా హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశంలో జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గంగాధర్ ,తెదేపా నేతలు రామకృష్ణ నాయుడు, రమేష్ బాబు, రేపల్లె సుబ్బారాయుడు, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి టిడిపి నేతలు



నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా మండలంలోని తుడిచెర్ల గ్రామంలో నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్య కురిసినటువంటి అకాల వర్షాల వల్ల కష్టపడి పండించిన రైతుల వరి ధాన్యం మొత్తం తడిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, కొంతమంది రైతుల ధాన్యం మొలకలు ఎత్తి పనికి రాకుండా పోయే పరిస్థితి, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, పంట నష్టపరిహారం చెల్లించాలని, పంటల బీమా పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి ప్రధానమంత్రి ఫసల్ యోజన పథకాన్ని అమలు చేసి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులైన రైతులకు అందించాలని, తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నము, కేంద్ర ఇచ్చే నిధులను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వకుండా పంటల బీమా పథకం వర్తింపకుండా, వాటిని కూడా నవ రవరత్నాలకు ఉపయోగించడం దారుణమని, రైతుల మెడలకు గురితాలు బిగించే విధంగా ప్రవర్తిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ యాదవ్ పాణ్యం వేణుగోపాల్, బుల్లెద్దుల రాజన్న అఖిల్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కనగానపల్లిలో టిడిపి సెక్షన్ ఇన్‌ఛార్జ్ నియామకాలు



కనగానపల్లి మండలం వేపకుంట గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సెక్షన్ ఇంచార్జలను నియమించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ కోఆర్డినేటర్ బోయపాటి సుధాకర్, మండల కన్వీనర్ యాతం పోతులయ్య, రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్, రాష్ట్ర బీసీ సెల్ భానుకోట నరసింహ యాదవ్, మాజీ ఎంపీపీ ముకుంద నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ లు పూజారి రాజాకృష్ణ యాదవ్, వేపకుంట నాయకులు ప్రభాకర్ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ ఎనుముల రామలింగ, సి లింగన్న, వయ్యాల రామలింగ, తలారి రమేష్, తలారి చంద్రాయుడు,పుజారి కుళ్ళాయి,బొగ్గు రామలింగ, జయరాం, టీ ఆనంద్, డి నారప్ప నాయుడు,జి వారాది మం ఓబన్న,ఈ ఓబులపతి,రత్నమ్మ,గొల్ల వెంకటేష్ వేపకుంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నియమించారు.

సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమన్ని నిర్వహించారు.



## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

# కర్నూలులో కదం తొక్కిన యువగళం పాదయాత్ర

యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కర్నూలు నగరంలో దుమ్మురేపింది. కర్నూలు శివారులోని రేడియో స్టేషన్ విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. యువనేతపై కర్నూలు ప్రజలు పూలవర్షం కురిపిస్తూ స్వాగతించారు. యువకులు బాణాసంచా కాలుస్తూ కేరింతలు కొడుతూ నినాదాలతో హోరెత్తించారు. తొలుత కర్నూలు బళ్లారి సర్కిల్ లో యువనేతకు అపూర్వ స్వాగతం లభించింది. నిలువెత్తు గజమాలతో అక్కడి ప్రజలు యువనేతను స్వాగతించారు. దారిపొడవునా అందరి ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమ్యలను అడిగి తెలుసుకున్నారు. యువనేత





పాదయాత్ర చేసే రహదార్లపైకి జనం భారీగా చేరుకున్నారు. లోకేష్ ని చూసేందుకు భారీగా రోడ్ల పైకి వచ్చిన యువత, మహిళలు, వృద్ధులు పెద్దఎత్తున తరలివచ్చారు. రోడ్లవెంట భవనాలపైనుంచి చేతులు ఊపుతూ యువనేతకు అభివాదం తెలిపారు. నాలుగేళ్లు మా దిక్కు చూడని ఎమ్మెల్యే మీరు వస్తున్నారు అని తెలిసి నిన్న సాయంత్రం హడావిడి గా వచ్చి పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వెళ్ళిపోయారని కొందరు స్థానికులు లోకేష్ కు తెలిపారు. వార్డుల్లో



తాగునీటి సమస్య, డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని లోకేష్ వద్ద పలు కాలనీల వాసులు ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు టౌన్ వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారం చేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. కర్నూలు 48వడివిజన్ రోజాదర్గా వద్ద యువనేత నారా లోకేష్ ముస్లిం మతపెద్దలను కలిసి వారి ఆశీర్వచనం తీసుకున్నారు. రోజా దర్గాలోకి వెళ్లి మతపెద్దలకు అభివాదం చేసిన లోకేష్ ను వారు ఆత్మీయంగా అక్కున చేర్చుకున్నారు. యువగళం పాదయాత్ర విజయవంతమయ్యేలా తనను ఆశీర్వదించాలని మతపెద్దలను లోకేష్ విన్నవించారు. రాబోయే ఎన్నికల్లో









చంద్రబాబునాయుడు సిఎం కావాలని అల్లాను ప్రార్థించాల్సిందిగా యువనేత మతపెద్దలను కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు యువనేతకు షాయా కప్పి ఫాతియా అందజేశారు. మసీదు నిర్వహణ, ముస్లిం సోదరులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై లోకేష్ వారిని అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక మసీదులు, దర్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. చాలాచోట్ల ఖబరిస్తాన్ లు ఆక్రమణలకు గురైన విషయం తన దృష్టికి వచ్చిందని, రక్షణగోడలు ఏర్పాటుచేసి వాటిని పరిరక్షిస్తామని లోకేష్ తెలిపారు. దారిపొడవునా నిరుద్యోగ యువకులు, దివ్యాంగులు, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ





సామాజికవర్గీయులు, మైనారిటీలు, వివిధ బస్తీల వాసులు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. కర్నూలు బస్టాండు సమీపంలో దివ్యాంగ చర్మకారుడు నాగన్నను కలిసి ఆయన సమస్యలు తెలుసుకున్నారు. 43వవార్డులు పేదలు నివసించే కాలనీలోకి వెళ్లిన లోకేష్ వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. కర్నూలు శ్రీనివాసనగర్ లోని స్టాంటన్ స్మారక తెలుగు బాప్టిస్ట్ చర్చిలో యువనేత నారా లోకేష్ ప్రార్థనలు చేశారు.



పాదయాత్ర సందర్భంగా సందర్భంగా చర్చిలోకి వెళ్లిన లోకేష్ కు క్రిస్టియన్ మతపెద్దలు సాదరంగా ఆహ్వానం పలికారు. యువనేత చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలంటూ మతపెద్దలు ఈ సందర్భంగా ప్రార్థనలు చేశారు అనంతరం లోకేష్ మతపెద్దల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో శ్మశాన వాటిక సమస్య ఉందని వారు తెలుపగా, అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శనివారం నాడు కర్నూలులో 7.5 కి.మీ. మేర సాగిన పాదయాత్ర ఎస్ టిజిసి గ్రౌండ్స్ కు చేరుకుంది. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1169.7 కి.మీ పూర్తయింది. కర్నూలు ఎస్ టిజిసి గ్రౌండ్స్ లో ఆదివారం ముస్లిం మైనారిటీ సోదరులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో యువనేత పాల్గొంటారు.

నిస్సహాయుల ఉసురు పోసుకోవడం పాపం జగన్ రెడ్డీ! భగత్ సింగ్ నగర్ లో పెన్షన్లు తొలగించిన శాంతమ్మ, దేవసహాయంలు యువనేతను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఒకరేమో వృద్ధుడు..మరొకరేమో దివ్యాంగురాలు..నిస్సహాయులు..వీళ్ల బతుకుకి ఆసరా అయిన పింఛను తీసేయడానికి మనసు ఎలా ఒప్పింది జగన్ మోహన్ రెడ్డి? కర్నూలు టౌన్‌లో ఈ నిస్సహాయులు నన్ను కలిసి తమ ఆవేదన వెళ్లగక్కారు. పింఛను పథకానికి నీ తండ్రి పేరు పెట్టుకుని లక్షలాది మంది వృద్ధులు దివ్యాంగులు, వితంతువుల పింఛన్లు తీసేసి ఉసురు పోసుకోవడం పాపం అనిపించడం లేదా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# మళ్ళీ వస్తా .. నా పోరాటం చూపిస్తా

(మొదటి పేజీ తరువాయి)



ఓదార్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పేద రైతులు, కౌలు రైతులంటే జగన్ కి లెక్క లేదు, అహంభావంతో ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రభుత్వం మెడలు వంచైనా రైతులకు న్యాయం చేయించే బాధ్యత నాది, రైతులు ఐక్యమత్యంగా ఉంటేనే న్యాయం జరుగుతుందన్నారు. రైతులు భయపడి ఆత్మహత్యలు చేసుకోవద్దు , మీకు అండగా నేనుంటా ప్రభుత్వంపై పోరాడదాం అంటూ భరోసా ఇచ్చారు. రైతుల ముందు నేనుంటా అరెస్ట్ చేస్తే నన్ను చేయనివ్వండి అంటూ సవాల్ చేశారు. ఏపీలో దళారుల రాజ్యం నడుస్తుంది. రైతు దగా ప్రభుత్వమే ఇది అని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యమే రైతుల పట్ల శాపంగా మారింది. దళారులు దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. భారీ వర్షాల వల్ల ధాన్యం రైతులు బాగా నష్టపోయారు. తడిసిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయడం లేదు.ధాన్యం పొలం నుంచి నేరుగా రైస్ మిల్ కు వెళ్లాలి. సంచులు లేక ధాన్యం పొలంలోనే తడిసిపోయాయి. ప్రభుత్వ వైఫల్యం వల్లే ధాన్యం రైతులు నష్టపోయారు. పంటంతా నీట మునగడం వల్ల పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారని చెప్పారు. నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు. ఆర్బీకే వ్యవస్థ ఏమైంది? సైకో జగన్ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ధాన్యం రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు. మా పంట మునిగింది. పరిహారం ఇవ్వాలనే నినాదంతో ఆందోళనలు నిర్వహిస్తామని వెల్లడించారు. మంత్రులు బొల్లు కబుర్లు ఆపి ధైర్యముంటే రైతుల దగ్గరకు రావాలి అని సవాల్ చేశారు. సీఎం క్షేత్రస్థాయికి వస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. తాడేపల్లి కొంపలో కూర్చుంటే వాస్తవాలు తెలియవు, నేను వచ్చాక రైతులకు గోనె సంచులు పంపారని చెప్పారు. రైతులకు ధైర్యం ఇవ్వడానికే నేను వచ్చా, పోలీసులు బ్యాడ్జ్ లు పెట్టుకోకుండా వచ్చి రైతులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. రైతులకు ధైర్యంగా నేను నిలబడతా, రైతులకు న్యాయం జరిగే వరకూ వారి తరపున పోరాడతానని వెల్లడించారు. రైస్ మిల్లర్లు సీఎం ఒత్తిడికి లోనై రైతులను ఇబ్బంది పెట్టొద్దు. రైతులను ఇబ్బంది పెడితే రైస్ మిల్లర్లు జైలుకు వెళ్లక తప్పదు. డబ్బులు తీసుకున్న మిల్లర్లపై అన్ని పోలీస్ స్టేషన్లలో కేసులు పెడతాం, పోలీసులు కేసు తీసుకోకపోతే ప్రైవేట్ కేసు వేస్తామని హెచ్చరించారు.

ఉభయ గోదావరి జిల్లాల్లో మూడు రోజుల్లో 8 నియోజకవర్గాల్లో పర్యటించాను. రైతుల కష్టాలు, బాధల్ని చూశానని చంద్రబాబు చెప్పారు. ఆర్బీకె నిబంధనల ప్రకారం పనిచేస్తుందా లేదా? సిఎం చెప్పాలి, నిబంధనలు అమలు అయితే రైతులు మిల్లుకు డబ్బు ఎందుకు కట్టాలి? ఎందుకు టోల్ ఫ్రీ నెంబర్ పనిచేయడం లేదు అని ప్రశ్నించారు. మిల్లర్లు ట్రాక్టర్ కు 20 వేల రూపాయలు కూడా కట్టించుకుంటున్నారు.

రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న మిల్లర్లపై ఎందుకు కేసులు పెట్టలేదు.మిల్లర్లు వసూలు చేసిన డబ్బు తాడేపల్లి ప్యాలెస్ కో పోతుంది. అందుకే వారిపై కేసులు పెట్టడం లేదు అని ఆరోపించారు. ఆర్బీకె సెంటర్ లో మొన్నటి వరకు ఆన్ లైన్ అన్నారు. మళ్లీ ఆఫ్ లైన్ అంటున్నారు. అందుకే తుగ్లక్ పాలన అనేది అని విమర్శించారు. ఏ తప్పు చేయని ఆదిరెడ్డి అప్పారావుపై కేసుపెట్టిన ప్రభుత్వం, రాజమండ్రి సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకున్న ప్రభుత్వం తప్పు చేసిన రైస్ మిల్లర్ల పై ఎందుకు చర్యలు తీసుకోలేదు? అని ప్రశ్నించారు. మద్దతు ధర రూ. 1530 ఎందుకు ఇవ్వడం లేదు? రైతుల నుంచి కొట్టేసిన డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్తుందో తేలాలన్నారు. నేడు రైతు, కౌలు రైతు నాశనం అయ్యారు. ఏప్రిల్ 1 నుంచి ఎందుకు ధాన్యం సేకరించలేదు. సంచులు ఎందుకు సిద్ధం చేయలేదు.

తెలుగు దేశం ప్రభుత్వంలో ఎప్పుడూ ఇలాంటి సమస్య రాలేదు, నాడు అక్రమాలకు పాల్పడితే రైస్ మిల్లర్లు సహా అందరినీ అరెస్టు చేశామని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్ గా భాస్కర్ రెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆయన కొడుకు, ఇంకో కొడుకు ఎమ్మెల్యే, వీరంతా కలిసి రైతుల్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. జగన్ పెళ్లిళ్లు, పేరంటాల్లో బిజీ గా ఉన్నాడు. రైతులు పట్టడం లేదని విమర్శించారు. ప్రభుత్వం బస్తాకు రూ.1530 ఇచ్చి తీరాలి. పొలంలో ఉండే పంటకు బీమా చేయించలేదు. దీంతో రైతులునష్టపోయారని చెప్పారు. వరి పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి, మొక్కజొన్నకు కూడా ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. రైతులు ఏం నష్టపోయారో వీడియోలు తీసి పంపండి. ఈ ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చేలా ఒత్తిడి తెద్దాం, వాళ్లు ఇవ్వకపోతే, టీడీపీ ప్రభుత్వం వచ్చాక నష్టపరిహారం ఇస్తామని వెల్లడించారు. పాడైన ధాన్యం సేకరించకపోతే, జగన్ ఇంటికి ఈ ధాన్యం పంపుదాం. ఆయన ఎలాగూ బయటకు రాడు. మనమే అక్కడికి ఈ ధాన్యం పంపుదాం అని చెప్పారు. 72 గంటల్లో ప్రభుత్వం మొత్తం ధాన్యం కొనుగోలు చేయకపోతే పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తామని చంద్రబాబు హెచ్చరించారు.

# తాడేపల్లి ప్యాలెస్‌కు తడిసిన ధాన్యం



(మొదటి పేజీ తరువాయి)

72 గంటల్లో ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఎవరు పారబోయొద్దు. ధాన్యం కొనుగోలు చేయకపోతే మనమే సీఎం జగన్ నివాసం తాడేపల్లి ప్యాలెస్ తీసుకువెళ్దాం. సీఎం జగన్ ఇంటి ముందు ఈ ధాన్యం తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండండి అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రైతులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్ ముప్పవరం లో అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన ప్రాంతాలలో శనివారం చంద్రబాబు పర్యటించారు. అక్కడ వర్షానికి తడిసి రోడ్డు వెంట ఆరబెట్టిన ధాన్యాన్ని చంద్రబాబు పరిశీలించారు. రైతులతో స్వయంగా మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ రైతులకు ధైర్యం చెప్పారు. రైతులు కష్టాల్లో ఉంటే జగన్ ఎక్కడ? సీఎంకి రైతుల్ని పరామర్శించే బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. అకాల వర్షాలకు రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు, మిల్లరులు కలిసి రైతుల్ని దోపిడి చేస్తున్నారు అని ఆరోపించారు. మిల్లర్లు ఎందుకు డబ్బులు కట్టించుకుంటున్నారు . వారికి లైసెన్సు ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. పోరాడాల్సిందిగా రైతులకు పిలుపునిచ్చారు. పోరాడితే నష్టం లేదు. కేసులు పెడతారని భయపడవద్దు అని రైతులకు సూచించారు. నష్టపోయిన రైతులను ఆదుకునేవారకు ప్రభుత్వాన్ని వదలిపెట్టేది లేదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ రైతులకు అండగా వుంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ తాను పోరాడుతానని చంద్రబాబు వెల్లడించారు.

## అర్హులు అందరికీ ఇళ్ళు

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కర్నూలు 43వవార్డులో పేదలు నివసించే కాలనీలోకి వెళ్లిన లోకేష్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 43వవార్డు వాటర్ వర్క్స్ ఎదురుగా గత 30ఏళ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్నాం.కూలీపనులు చేసుకుని జీవనం సాగించే మాకు మీ ప్రభుత్వం వచ్చా ఇళ్లు నిర్మించి ఇవ్వండి. మా గుడిసెలకు పగటిపూట విద్యుత్ ఇవ్వడం లేదు, దీంతో మా బస్తీ వాసులు ఇబ్బంది పడుతున్నాం. మీ ప్రభుత్వం వచ్చాక పగటిపూట కరెంటు సరఫరా చేయాల్సిందిగా కోరుతున్నామని లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం దోచుకోవడానికే జగనన్న ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సెంటుపట్టా పేరుతో రూ.7వేల కోట్లు దోచుకున్నారు. 30లక్షల ఇళ్లు కడతామన్న జగన్... నాలుగేళ్లలో కట్టింది కేవలం 5ఇళ్లు మాత్రమే. 43వవార్డు బస్తీ వాసులకు పగటిపూట విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటాం. కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం. త్రాగునీరు అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# ఎయిడెడ్ విద్యాసంస్థలను కొనసాగిస్తాం

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక ఎయిడెడ్ విద్యాసంస్థలను కొనసాగించి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కర్నూలు అశోక్ నగర్ లో టిఎన్ టియుసి ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జీవో.నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందించాలి. ఎయిడెడ్ విద్యా వ్యవస్థను పునరుద్ధరించి, పేదలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తెచ్చి విద్యా కానుక, యూనిఫామ్ ను పూర్తి స్థాయిలో అందరికీ అందించాలి. పాఠశాల విలీన ప్రక్రియకు సంబంధించి జోవోలు 84, 85, 117, 128ని రద్దు చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనంతోపాటు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.3లక్షల ఉద్యోగాలు భర్తీచేయాలి. ఏటా జాబ్



కేలండర్ విడుదల చేయాలి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవిద్యార్థులకు విద్యను దూరం చేసేవిధంగా తప్పుడు విధానాలను అవలంభిస్తున్నాడు. పీజీ విద్యార్థులకు విద్యను దూరం చేసే జిఓ 77ని రద్దుచేసి, పాత ఫీ రీఎంబర్స్ మెంట్ విధానాన్ని అమలులోకి తెస్తాం. ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వంలో విలీనం పేరుతో భూముల్ని దోచుకునేందుకు ప్రయత్నించారు. హాస్టళ్లలో సౌకర్యాలను మెరుగుపర్చి, నాణ్యమైన విద్యను అందిస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ఖాళీ పోస్టులన్నీ భర్తీచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# అర్హులందరికీ పెన్షన్‌లు

## నారా లోకేష్ హామీ



టీడీపీ అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ పెన్షన్లు ఇస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కర్నూలు 45వవార్డు లేబర్ కాలనీ వాసులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా కాలనీలో పక్కా ఇళ్ల కోసం 600మంది దరఖాస్తు చేస్తే, ఒక్కరికి కూడా ఇవ్వలేదు. మా డివిజన్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేక ఇబ్బందులు పడుతున్నాం. గతంలో మా డివిజన్ లో 1200 మంది పెన్షన్లు తీసుకోగా, ప్రస్తుతం ఆ సంఖ్యను 350కి కుదించారు. ఇంటిపన్నులు, విద్యుత్ బిల్లులు భారీగా పెరిగాయి. చెత్త పన్ను వేసి ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారు. గతంలో సమయం కుదిరినప్పుడు వెళ్లి రేషన్ షాపుల్లో బియ్యం తెచ్చుకునే వాళ్లం. కానీ ఇప్పుడు రేషన్ వాహనాల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. గతంలో రూ.1200 ఉన్న ట్రక్కు ఇసుక ప్రస్తుతం రూ.6.500 అయింది. రోడ్డు ప్రక్కన ద్విచక్ర వాహనాలు ఆపితే భారీఎత్తున చలాన్లు వేస్తూ దోచుకుంటున్నారు అని లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ పేదలకు సెంటుపట్టాల పేరుతో రూ.7వేల కోట్లు దోచుకున్నారు. ఆవాసయోగ్యం కాని కొండలు, గుట్టల్లో ఇచ్చిన స్థలాలు కూడా వైసిపి కార్యకర్తలకు పంచుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. రేషన్ వాహనాల దోచుకునేందుకే ఇంటివద్దకే రేషన్ ప్రవేశపెట్టాడు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇసుకలో రూ.10వేల కోట్లు దోచుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఇసుక విధానాన్ని సరళీకరించి ప్రజందరికీ ఇసుక అందుబాటులోకి తెస్తామని లోకేష హామీ ఇచ్చారు.



# పేద చర్మకారులకు సబ్సిడీ రుణాలు

## నారా లోకేష్ హామీ

టీడిపి అధికారంలోకి రాగానే పేద చర్మకారులకు సబ్సిడీ రుణాలను అందజేసి ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కర్నూలు బస్టాండు సమీపంలో చెప్పులు కుడుతున్న చర్మకారుడు నాగన్నను కలిసిన యువనేత లోకేష్, ఆయన కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చర్మకారుడు నాగన్న మాట్లాడుతూ నేను దివ్యాంగుడిని, ప్రతిరోజు ట్రైసైకిల్ పై పందిపాడునుంది కర్నూలు వచ్చి చెప్పులు కుట్టుకుని జీవనం సాగిస్తున్నా. రోజంతా పనిచేస్తే రూ.400 వస్తాయి. పెరిగిన నిత్యవసరాలు, విద్యుత్ బిల్లులతో వచ్చే సంపాదన ఏ మూలకు సరిపోవడం లేదు. గత నెలలో రూ.3,500 కరెంటు బిల్లు వచ్చింది. నాకువచ్చే రూ.3వేల పింఛనుకు మరో 500 కలిపి కరెంటు బిల్లు కట్టాను. నాకు నలుగురు బిడ్డలు ఉన్నారు. ఆడపిల్లకు పెళ్లిచేసి పంపించాను, ముగ్గురు మగపిల్లలు ఆటోతోలుకుని జీవనం సాగిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. నాగన్న కష్టాన్ని విని లోకేష చలిల్లిపోయారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సామాన్య ప్రజలు బతకడమే కష్టంగా మారింది. ఇప్పటివరకు 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్రప్రజల నడ్డివిరిచారు. టీడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యవసరాల ధరలను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు ఉపశమనం కలిగిస్తాం. మరో ఏడాది ఓపిక పట్టండి. రాబోయే చంద్రన్న ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. అని లోకేష భరోసా ఇచ్చారు.

# చంద్రన్నను సిఎంను చేయాలి

## నారా లోకేష్ విజ్ఞప్తి

పేదలకోసం పనిచేసే చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు సహకారం అందించండి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కర్నూలు 48వవార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ వాసులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గత 20 ఏళ్ల నుండి 48వ వార్డులో 250 కుటుంబాలు నివసిస్తున్నాం. ఇక్కడ సరిగా డ్రైనేజీ కాలువలు లేవు, రోడ్లు లేక వర్షాలు వస్తే ఇబ్బందులు పడుతున్నాం. మంచినీటి సమస్య వెంటాడుతోంది. ఎండాకాల వస్తే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మా ప్రాంతంలో చాలామందికి ఇళ్లులేవు, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యల పరిష్కారానికి నారా లోకేష హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మేయర్ రామయ్యలకు దోచుకోవడంపై శ్రద్ధ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంపై లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు నగరంలో ఇంటింటికీ కుళాయి అందజేసి, తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. రోడ్లు, డ్రైనేజిలు వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాం. ఇళ్లులేని పేదలందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.



చైతన్యరథం

# జాబ్ కేలండర్.. ఉద్యోగాల భర్తీ

## యువతకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే యేటా జాబ్ కేలండర్ ను జనవరిలో విడుదల చేసి, ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కర్నూలు 48వ డివిజన్ ప్రకాష్ నగర్ లో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ సబ్ ప్లాన్ ను నిధులను మాకు మాత్రమే ఖర్చుచేయాలి. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి రుణాలు అందించాలి. ప్రైవేట్, అన్ ఎయిడెడ్, డిగ్రీ కాలేజిల్లో టైమ్ స్కేల్ తో పాటు ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి. ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీ బ్లాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి. విపత్తుల సమయంలో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్లకు భృతి అందించాలి. ప్రతి ప్రైవేటు ఉద్యోగికి ప్రభుత్వమే ఆరోగ్య పథకాలు, బీమా



సౌకర్యం కల్పించాలి.ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉంటున్న యువత జీవితాల్లో మార్పులు తీసుకురావాలి. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో ఎస్సీలను మాత్రమే ఇంఛార్జ్ లుగా నియమించి, అగ్రవర్ణాల పెత్తనం లేకుండా చేయాలి. పెన్షన్ తీసుకునే ఉద్యోగులకు సరైన సమయంలో పెన్షన్ రావడం లేదు. మా వార్డులో శుభకార్యాలయాలు చేసుకోవడానికి కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.33,504 కోట్లు దారి మళ్లించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధికే ఖర్చు చేస్తాం. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి, కార్లు, జేసీబీలు, ట్రాక్టర్లు వంటి వాటి కొనుగోలు మేము సహకరిస్తే.. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఒక్క రుణం కూడా ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు గతంలో భర్తీ చేశాం..మళ్లీ భర్తీ చేస్తాం. రాష్ట్రంలో నిరుద్యోగిత యేటా పెరుగుతోంది. పరిశ్రమలు తీసుకొస్తాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

## లోకేష్‌కు ముస్లిం మతపెద్దల ఆశీర్వచనం



యువగళం పాదయాత్ర సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం కర్నూలు 48వవార్డు రోజాదర్గా వద్ద ముస్లిం మతపెద్దలను కలిసి వారి ఆశీర్వచనం తీసుకున్నారు.రోజా దర్గాలోకి వెళ్లి మతపెద్దలకు అభివాదం చేసిన లోకేష్ ను వారు ఆత్మీయంగా అక్కున చేర్చుకున్నారు. యువగళం పాదయాత్ర విజయవంతమయ్యేలా తనను ఆశీర్వదించాలని మతపెద్దలను లోకేష్ విన్నవించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సిఎం కావాలని అల్లాను ప్రార్థించాల్సిందిగా యువనేత మతపెద్దలను కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు యువనేతకు షాయా కప్పి ఫాతియా అందజేశారు. మసీదు నిర్వహణ, ముస్లిం సోదరులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై లోకేష్ వారిని అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక మసీదులు, దర్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. చాలాచోట్ల ఖబరిస్తాన్ లు ఆక్రమణలకు గురైన విషయం తన దృష్టికి వచ్చిందని, రక్షణగోడలు ఏర్పాటుచేసి వాటిని పరిరక్షిస్తామని లోకేష్ తెలిపారు.

## చర్చిలో లోకేష్ ప్రార్థనలు

యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కర్నూలు శ్రీనివాసనగర్ లోని స్టాంటన్ స్మారక తెలుగు బాప్టిస్ట్ చర్చిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రార్థనలు చేశారు.చర్చిలోకి వెళ్లిన లోకేష్ కు క్రిస్టియన్ మతపెద్దలు సాదరంగా ఆహ్వానం పలికారు. యువనేత చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలంటూ మతపెద్దలు ఈ సందర్భంగా ప్రార్థనలు చేశారు. అనంతరం లోకేష్ మతపెద్దల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో శ్మశాన వాటిక సమస్య ఉందని వారు తెలుపగా, అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.





## వక్ఫ్ బోర్డుకు జుడీషియల్ అధికారాలు

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చాక వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం కర్నూలు కార్ల్ మార్క్స్ నగర్ లో ముస్లిం మైనారిటీ ప్రతినిధులు యువనేత నారా లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. ముఖ్యమంత్రి జగన్ మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైంది. మసీదులు, దర్గాలు, ఖబరస్తాన్ ల అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ విఫలమయ్యారు. దుల్హాన్ పథకానికి ఆంక్షలు పెట్టి ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం ద్రోహం చేసింది. మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయిస్తామన్న హామీ నెరవేర్చలేదు. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని వైసీపీ ప్రభుత్వం మాట తప్పింది. విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసి, పేద ముస్లిం విద్యార్థులకు ఉన్నత విద్యను దూరంచేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలి అని వారు కోరారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ముస్లింలపై అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. ముస్లిం మైనారిటీలకు చెందిన వక్ఫ్ బోర్డు ఆస్తులను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. పలమనేరులో మిస్బాను అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారు. నంద్యాలలో వైసిపినేతల వేధింపులు తాళలేక అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. మసీదు ఆస్తుల కబ్జాపై ప్రశ్నించిన ఇబ్రహీంను నర్సరావుపేటలో దారుణంగా హతమార్చారు. వక్ఫ్ ఆస్తులను, కబరస్తాన్ లను వైసీపీ నాయకులు కబ్జా చేస్తున్నారు. ముస్లింల ఉపాధికి ఉపకరించేలా ఇస్లామిక్ బ్యాంక్ ను ఏర్పాటుచేస్తాం. దుల్హాన్ పథకాన్ని గతంలో మాదిరిగా కొనసాగిస్తాం. మసీదులు, దర్గాలు, ఖబరస్తాన్ లను అభివృద్ధి చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

## కర్నూలులో క్రిష్టియన్ కమ్యునిటీ హాల్

### నారా లోకేష్ హామీ

కర్నూలులో క్రిస్టియన్ సోదరుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా శనివారం కర్నూలు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు వద్ద క్రిస్టియన్ సంఘ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. కర్నూలులో పాస్టర్లు, సంఘ పెద్దలు, క్రైస్తవ సమాజ సమావేశాల కోసం కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న శ్మశానవాటికలో స్థలం కొరత ఏర్పడింది. దీంతో అత్యక్రియలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

స్థలాన్ని కేటాయించి శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వేలకోట్ల రూపాయల క్రిస్టియన్ మైనారిటీల ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయి. పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే క్రిస్టియన్ ఎయిడెడ్ పాఠశాలలను విలీనంపేరుతో కొట్టేశారు. శ్మశాన వాటికకు అవసరమైన కొత్త స్థలాన్ని కూడా కేటాయిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# చిన్న మచ్చ కూడా లేని రాజారావును ఎందుకు బదిలీ చేశారు

## టిడిపి పొలిట్ సభ్యుడు వర్ల రామయ్య

సర్వీస్ లో ఉన్నంతకాలం చిన్నమచ్చ లేకుండా పనిచేసి రివార్డులు, ఇంక్రిమెంట్లు, ప్రశంసలు పొందిన జైలు సూపరిండెంట్ రాజారావుని ఎందుకు బదిలీ చేసిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ముఖ్యమంత్రి జగన్ ను ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఏమాత్రం నైతిక విలువలున్నా రాజారావుని తిరిగి రాజమహేంద్రవరం జైల్ సూపరిండెంట్‌గా నియమించాలని కోరారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం వర్లరామయ్య విలేకరులతో మాట్లాడుతూ "జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ ఫ్యాక్షన్ రిడన్ గవర్నమెంట్ రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టులకు రెండు గ్రూపులగా ఉంటారు. ఒకగ్రూపు అంటే మరోగ్రూపుకి పడదు. ఒకగ్రూపులో ఎవరైనా మంచిచేస్తే, మరోగ్రూపులోని వారు ఓర్చుకోలేరు. ఆ రకమైన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. జగన్మోహన్ రెడ్డిగారిది ప్రజాస్వామ్యప్రభుత్వం కాదు. ఇట్ ఈజ్ ఏ ఫ్యాక్షన్ రిడన్ గవర్నమెంట్. ఎందుకు నేను ఈ మాట అంటున్నాను అంటే, నిన్న ప్రభుత్వం రాజమహేంద్రవరం జైలు సూపరిండెంట్ ఎస్.రాజారావుని కారణాలుచూపకుండా బదిలీ చేసింది. ఒక ఎస్టీ ఎరుకల కులానికి చెందిన అధికారిని ఈ ప్రభుత్వం, ఈ ఫ్యాక్షన్ ప్రభుత్వం, చట్టవ్యతిరేక ప్రభుత్వం, అవగాహనలేని ప్రభుత్వం, అకస్మాత్తుగా ట్రాన్స్ ఫర్ చేసి, ఒక అప్రధాన పొజిషన్ కి పంపించింది. 32సంవత్సరాల సర్వీస్ చేశాడు అతను. ఇంకా రెండున్నర సంవత్సరాలుంది. ఏ రిమార్క్ లేని రాజారావుని బదిలీ చేసిన మీ ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వమా ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. ఇంకా ప్రమోషన్ పొందే అవకాశాలు కూడా ఉన్నాయి. ఏచిన్న రిమార్క్ లేని అధికారి అత ను. నాక్కూడా తెలుసు. నేనుసర్వీస్ లో ఉన్నప్పుడు కూడా చూశాను అతన్ని, నేను పోలీస్‌లో ఉండేవాడిని, అతను జైల్ డిపార్ట్ మెంట్ లో ఉండేవాడు. అతన్ని ఈ ప్రభుత్వం బదిలీ చేసింది. మీది ప్రజాస్వామ్యప్రభుత్వమా అని జగన్మోహన్ రెడ్డిగారిని అడుగుతున్నాను. హోంశాఖే జైళ్ల విభాగాన్ని కూడా చూస్తుంది. కానీహోంశాఖ మంత్రికి ఏమీతెలియదు. అంతా చూసేది సజ్జల రామకృష్ణారెడ్డే కదా! అంతా తానై నడిపిస్తున్న సజ్జల, హిస్ ఓనర్ జగన్మోహన్ రెడ్డిగారు ట్రాన్స్ ఫర్ చేయమనగానే చేసేశారు. గౌరవహైకోర్టు జడ్జి అనయ తుల్లాఖాన్ సెంట్రల్ ప్రిజన్ విజిట్ చేసి, భలేపెట్టావయ్యా ప్రిజన్ ని, పద్ధతిగా నడిపిస్తున్నావు అని క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చారు రాజారావుకి. ప్రభుత్వం అదిచూసి ఆ అధికారికి స్పెషల్ ఇంక్రిమెంట్ కూడా ఇచ్చింది. హోంమంత్రి వనితగారు కూడా రాజారావుని షేక్ హ్యాండ్ ఇచ్చిమరీ మెచ్చుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిసారి అతన్ని పిలిపించి గౌరవించేవారంటా! ఇతన్ని ఆదర్శంగా తీసుకోండి అని పలుమార్లు మెచ్చుకున్న సందర్భాలుకూడా ఉన్నాయి. అలాంటి వ్యక్తి ఏంతప్పుచేశాడని బదిలీచేశారు? జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్టాలు ఒక్క వైసీపీవారికే వర్తిస్తాయా.. మిగతా పార్టీలకు వర్తించవా అని అన్నారు. నేను తెలుగుదేశం లీడర్‌గా ఈ ప్రశ్న గౌరవ ముఖ్యమంత్రిని అడగటంలేదు. ఒక మాజీ పోలీస్ అధికారిగా అడుగుతున్నాను. ఏం తప్పుచేశారని ఒక ఎరుకులకులానికి, ట్రైబల్ కులానికిచెందిన ఎస్.రాజారావుని రాజమహేంద్రవరం సెంట్రల్ ప్రిజన్ నుంచి బదిలీచేశారు. అక్కడుండే ఒకకుర్రాడు. అతనికి షోకుఎక్కువ, అసలువిషయం తక్కువట. అతను చెప్పాడ ట జైల్లోకలిశారు తెలుగుదేశం వారు అని. ఏం తెలుగుదేశంవారిని జైల్లోకలవకూడదా? ఏమిటి మీ పరిపాలన ఏమిటండీ ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చట్టాలు ఒక్క వైసీపీవారికే వర్తిస్తాయా.. మిగతాపార్టీలకు వర్తించవా? జైల్లో ఉన్న ప్రిజనర్ ని కలిసేహక్కు నాకుంది. ములాఖత్ కు వెళ్లి, అప్లికేషన్ పెట్టి, జైలుసూపరిండెంట్ ను కలిసి, అయ్యా నేను ఫలానాముద్దాయిని కలవాలని అడిగే హక్కుంది. ఆరోజున కూడా మంగళవారం రోజున భవానీగారు మా పార్టీ ఎమ్మెల్యే, చినరాజప్పగారు ఎమ్మెల్యే అండ్ ఫార్మర్ హోంమినిస్టర్, ఎంపీ మా రామ్మోహన్ నాయుడు. ఎంతబుద్ధి లేకుండా మీ ప్రభు త్వం, నిర్లజ్జగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తోంది జగన్మోహన్ రెడ్డిగారు.. మీకు అర్థమవుతోందా? పాత్రికేయులుకు కూడా తెలియాలి. ఎంత పనికిమాలినప్రభుత్వంలో మనం ఉంటున్నామో అన్నారు. వైసీపీ కాని వారందరూ ఈ రాష్ట్రంలో రక్షణలేకుండా ఉన్నారు. ఆ రోజున తెలుగుదేశంపార్టీకి చెందిన ఆముగ్గురుకూడా జైల్లోఉన్న ఆదిరెడ్డివాసు, అప్పారావుని కలవాలని అప్లికేషన్ పెట్టుకున్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎంపీని ఇదేరాజారావు మండు టెండలో నిలబెట్టారు. ఆయనప్రొసీజర్ అంతాచూసి రొటీన్ ప్రాసెస్ లోనే వారికి అవకాశమిచ్చారు. సూపరిండెంట్ హోదాలో ఆయనేమీ వారికి ఫేవర్ చేయలేదు. రెండుగంటలు మండు టెండలో నిలబెట్టాకే వారిని వెళ్లమన్నాడు. ఇంపార్టెంట్ ప్రిజనర్స్ ని సూపరింటెండ్ గదిలోకే పిలిపించి మాట్లాడి స్తారండీ. మీ 16నెలల జైలుజీవితంలో మీరుఎన్ని ములాఖత్ లుజరిపారు ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. మిమ్మల్ని కలవడానికి వచ్చిన మీ తల్లి, మీచెల్లి, మీ భార్య, మీబంధువులు మిమ్మల్ని కలిసి మాట్లాడింది సూపరిండెంట్ రూమ్ లోకాదా అని ప్రశ్నించారు. జగన్ మీరు చంచల్ గూడజైల్లో ఎన్నిసార్లు మాట్లాడలేదు అని అడిగారు. ఎన్నిసార్లు మీ వాళ్లతో మిలాఖత్ లుచేయలేదన్నారు. మీతల్లి, చెల్లి, మీ శ్రీమతి, మీ బంధువులు 16 నెలల్లో ఎన్నిసార్లు వచ్చిఉంటారు? మీ ములాఖత్ లు జరిగింది సూపరిండెంట్ రూమ్ లో కాదా అని అన్నారు. 16నెలల మీ జైలు జీవితంలో చంచల్ గూడ జైల్లో ఎన్ని మిలాఖత్ లుజరిగాయో, మిమ్మల్ని కలవడానికి వచ్చినవారు మిమ్మల్ని ఎక్కడ కలిశారో సమాధానంచెప్పండి జగన్ అన్నారు. గుండెలమీద చెయ్యివేసుకొని నిజంచెప్పండి. రాజ మహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఏం ఎక్స్‌ట్రార్డనరీ థింగ్ జరిగిందని జైలు సూపరిండెంట్ రాజారావుని బదిలీచేశారు. అతను ఎరుకల వాడు.. ఎస్టీవాడు..అతనితరుపున మాట్లాడేవారులేరని చేశారా అన్నారు. అతను తెలుగుదే శంవారిని ఎలా చేశాడని బదిలీచేశారా అన్నారు. అతను కాకపోతే మరొకరు ఎవరున్నా ఎలా చేయాల్సిందే. నిన్న చంద్రబాబుని ఎలౌ చేయలేదా? చంచల్ గూడ జైలుని మీరు సొంత గెస్ట్ హౌస్ లా నడిపారని అందరూ అనుకునేవారుగా ముఖ్యమంత్రి దానికేం చెబుతారా అన్నారు. ఎంపీ ఏమైనా కక్షకట్టి ములాఖత్ లు కూడా జరగొద్దనిచూస్తారా? అతను మిథున్ రెడ్డికి చెప్పాడటా...మిథున్ రెడ్డి ఆర్డర్ వేశాడంటా... ఆఘమేఘాలమీద రాజారావుని బదిలీ చేశారంటా! ఇది ప్రజాప్రభుత్వమని చెప్పుకునే అర్హత మీకుందా? ఇది సిగ్గుమాలిన వ్యవహారంకాదా అనిప్రశ్నిస్తున్నా. చెప్పకూడదు కానీ ఉదయం నేను అతనితో మాట్లాడాను. అతను చెప్పవద్ద న్నాడు..కానీ చెప్పాలి. చెప్పకపోతే ఈ పనికిమాలిన ప్రభుత్వం సంగతి మీకు తెలియదు. ఏంతప్పుచేశాడని రాజారావుని మానసికంగా చిత్రవధచేస్తూ, అతని క్యారెక్టర్ ఎసాసిన్ చేస్తున్నారు? నిబంధనలప్రకారమే టీడీపీనేతల్ని మిలాఖత్ కు అనుమతించిన అతన్ని బదిలీచేయడం న్యాయమా..ధర్మమా అని ఈప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. రాజారావుతో ఫోన్లో మాట్లాడితే అతను కంటనీరుపెట్టుకున్నాడు. అతని కన్నీరు నాకు ఫోన్లో కనపడింది. స్పందించే హృదయం ఉంటే కన్నీరు కనిపిస్తుంది. "అన్నా, నువ్వుకూడా తెలుసన్నానాకు. నా బిడ్డలు నన్నుప్రశ్నించారు అన్నా... నీఫోటోలు పేపర్లో వచ్చాయి ఏమిటి నాన్నా నా పెళ్లాంబిడ్డలుఏడుస్తున్నారు అన్నా, నేనేదో నేరంచేసినట్టు, నేనేదో తప్పు చేసినట్టు నాబంధువులు, నాభార్యా పిల్లు ప్రశ్నిస్తుంటే, ఏంచెప్పాలన్నా, చిత్రవధ అను భవిస్తున్నాఅన్నా" అని చెప్పుకున్నాడు. మీ మిథున్ రెడ్డికోసం అతన్ని చిత్రవధ చేస్తారా? పనికిమాలిన ఎంపీ భరత్.. అతనిగురించి చాలా కథలున్నాయి. అతని నడత..నడక.. అతని హావభావాలపై చాలాకథలున్నాయి. అతను చెప్పాడని ఒకఎరుకుల కులానికి చెందిన అధికారిని చిత్రవధచేస్తారా? అతని క్యారెక్టర్ ఎసాసిన్ చేస్తారా? ఇన్నిమెడల్స్ ఇన్ని ఇంక్రిమెంట్స్, ఇన్ని గుడ్ సర్వీస్ ఇంక్రిమెంట్స్ తీసుకున్న ఎరుకుల కులానికి చెందిన అధికా ని చిత్రవధచేయడం న్యాయమా? అతని క్యారెక్టర్ ఎసాసిన్ చేయడం న్యాయమా..ధర్మమా .. ఇది ప్రొసీజరా అని అడుగుతున్నాను. నేను జైళ్లశాఖ డీజీని గురించి మాట్లాడను. ఆయన ఒక రబ్బర్ స్టాంప్. నేను డీజీపీగురించి అసలే మాట్లాడను. పోలీసింగ్ కు ఆయనకు సంబంధమేలేదు. ఆయన రోజులు గడుపుకుంటూ, ఊరికే కాలంవెళ్లదీస్తున్నాడు. మిమ్మల్ని అడుగుతున్నాను ముఖ్యమంత్రి. మీరే సమాధానంచెప్పాలి. నిన్న చంద్రబాబు వెళ్తే ఊరికే పంపించారా? 14సంవత్సరాలు అనుభవం ఉన్నవ్యక్తి మాజీముఖ్యమంత్రి, 42 సంవత్సరాల రాజకీయసుచరిత్ర ఉన్నవ్యక్తినికూడా అన్నీ పరిశీలించాకే మిలాఖత్ కు పంపించారు. అదీ రాజారెడ్డి. ఎవరైనా అలానే చేస్తారు. ఎందుకు అతన్ని బదిలీచేశారో చెప్పాలి. ఎలిజిబులిటీ చెక్..స్క్రీనింగ్, ఆఫ్టర్ కేర్ ఫుల్ ఎగ్జామినేషన్? టీడీపీ నేతలు ముగ్గురిని అనుమ తించి, వారిని మిలాఖత్ చేస్తే, అతన్ని బదిలీచేయడం ఎంతవరకు న్యాయం..ధర్మమని అడుగుతున్నాను. ఎప్పుడు నాకుర్చీ లాక్కుంటారో, ఎప్పుడునన్ను జైలుకు పంపిస్తారో, ఎప్పుడు నన్ను పదవీచ్యుతిడిని చేస్తారో అన్న అభద్రతాభావంలో జగన్మో హన్ రెడ్డిగారు ఉన్నారు. ఈ ప్రభుత్వం ఎంతపనికిమాలిన ప్రభుత్వం? ఎంత అభద్రతాభావంతో కూడిన ప్రభుత్వం? ఏం జరిగినా కండారు పడిపోయి ఎప్పుడు నాకుర్చీ లాక్కుంటారో, ఎప్పుడునన్నుతీసుకెళ్లి జైలుకు పంపిస్తారో, ఎప్పుడు నన్ను పదవీచ్యుతిడిని చేస్తారో అన్నభయంలో ఉన్నారు జగన్మోహన్ రెడ్డిగారు. జగన్మోహన్ రెడ్డిగారు, ఆయనప్రభుత్వం అభద్రతాభావంలో ఉంది. ఏక్షణం నా పదవిపోతుందో ఏక్షణంలో నాపై తిరుగుబాటు జరుగుతుందో అన్నఅభద్రతాభావంలో ఉన్నారు. 2021లో మాపార్టీ లీడర్, మాపార్టీ జనరల్ సెక్రటరీ దేవినేని ఉమామహేశ్వరరావు గారిని కూడా అరెస్ట్ చేసి జైలుకిపంపారు. ఏదో సెల్ ఫోన్లో మాట్లాడాడని, ఒకఅపవాదు పెట్టి, ఇదే రాజారావు సూపరిండెంట్ గా ఉన్నజైలుకు పంపారు. ఆరోజునకూడా రాజారావుని బది లీచేస్తే, నన్నెందుకు ట్రాన్స్ ఫర్ చేశారని అతను అడిగాడు. ఎంక్వైరీ ఆర్డర్ చేశాడు. ఏతప్పు లేదని తెలిసి, ఈప్రభుత్వం సిగ్గుతో తలదించుకొని, అదే రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకి రాజారావుని పంపింది. మరలా ఇప్పుడు బదిలీచేసింది. ఏ విచారణ లేకుండా అతనికి పని ష్మెంట్ ఎలా ఇస్తారని అన్నారు. విచారణలేకుండా, ఎంక్వైరీ లేకుండా ఎలా పనిష్మెంట్ ఇస్తారని గౌరవ జగన్మోహన్ రెడ్డిని అడుగుతున్నాను. 1990లో సర్వీస్ లోచేరిన రాజారావు, చిన్నరి మార్క్ లేకుండా 32సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకున్న వ్యక్తిని ఈరకంగా చిత్రవధ చేయ డం, అతని క్యారెక్టర్ ఎసాసినేట్ చేయడం సరైందికాదు. మిగతా అధికారులారా ఈ ప్రభుత్వానికి భయపడకండి అన్నారు.



# రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలంటూ జగన్ కొత్త కుట్ర

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు



జగన్మోహన్ రెడ్డి మొట్టమొదటినుంచీ రాజధాని రైతులపై కక్షపూరితంగానే వ్యవహరిస్తున్నా డని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధానినిర్మాణానికి సరేఅన్న జగన్మోహన్ రెడ్డి, ముఖ్య మంత్రి అయ్యాక రోజుకోనాటకం ఆడుతూ, భూములిచ్చిన రైతులపై కక్షసాధింపులకు పాల్పడుతూ, ప్రజారాజధాని నిర్మాణాన్ని పడుకోబెట్టి, చివరకు ఏపీని రాజధానిలేని రాష్ట్రం గా మార్చాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు తెలిపారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "రాజధానిలోని ఆర్-5 జోన్ లోని 1134ఎకరాల్నిపేదలఇళ్లస్థలాలకు కేటాయిస్తూ, జీవోనెం-45 ఇచ్చారు. దాన్నివ్యతిరేకిస్తూ రాజధానిరైతులు కోర్టుకువెళితే, మధ్యంతరఉత్తర్వులు ఇ. వ్వడానికి న్యాయస్థానం నిరాకరించింది. దానిపై వైసీపీనేతలు, మంత్రులు, అధికారపార్టీ న్యా యవాదులు, లీగల్ అడ్వైజర్లు సంబరాలు జరుపుకుంటున్నారు. ఆర్-5 జోన్ పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదని పండుగచేసుకుంటున్నారు. కానీ ఇక్కడ ఆలోచించాల్సింది ఏమిటంటే చంద్రబాబు రాజధాని నిర్మాణానికి సంబంధిం చి మాస్టర్ ప్లాన్ రూపొందించినప్పుడు అమరావతిలో 5శాతం భూమిని పేదలకు కేటాయిం చారు. మాస్టర్ ప్లాన్ లో చాలా స్పష్టంగా పేదలకోసం జోన్-3లో 2,500ఎకరాలు కేటాయించిన ఘనత టీడీపీప్రభుత్వానిది. భూములుకేటాయించడమే గాకుండా, అక్కడే 5,024 మంది పేదలకోసం టిడ్కోఇళ్లనిర్మాణంకూడా ప్రారంభించి, 90శాతం పూర్తిచేయడం జరిగింది. పేదల కోసం చంద్రబాబు నిర్మించిన టిడ్కోఇళ్లను మిగిలిన 10శాతంపూర్తిచేసి, వారికి కేటాయించని జగన్మోహన్ రెడ్డి పేదలకోసం భూములిస్తానని చెప్పడం మరో కుట్రరాజకీయమనే చెప్పాలి. చంద్రబాబుగారు ప్రత్యేకంగాపేదలకోసం రాజధానిప్రాంతంలో 2,500ఎకరాలు కేటాయించి, 5024టిడ్కోఇళ్లను వారికోసం నిర్మిస్తే, వాటిని పేదలకు ఇవ్వలేని అసమర్థుడు, మరలా భూములిచ్చి, ఇళ్లుకడతామని చెప్పడం ఓట్లరాజకీయం కాక ఏమిటని ప్రశ్నిస్తున్నాం? అస లు ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి సిగ్గుందా అని ప్రశ్నిస్తున్నా. పేదలకు ఇవ్వకూడనిచోట ఇళ్లుఇస్తూ, మరలా చంద్రబాబు అడ్డుకున్నాడని దుష్ప్రచారం చేసి పబ్బంగడుపుకోవాలన్నదే జగన్ పన్నాగం. రాజధాని భూములపై సుప్రీంకోర్టులో విచా రణ జరుగుతుండగానే మరలా ఏదోరకంగా న్యూసెన్స్ చేయడానికే జగన్ వీధినాటకాలు మొదలెట్టాడు. అధికారంలో ఉన్నానని అడ్డగోలుగా అసాధ్యం కానిజీవోలుఇస్తూ, ప్రజల్ని మోసగించడానికి ప్రయత్నిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి జీవోపై నిన్నకూడా కోర్టు "తుది తీర్పుకి లోబడి ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలి" అని చెప్పింది. కోర్టులు ఏంచెబుతాయో అని ఆలోచనకూడా లేకుండా రాత్రికిరాత్రి పేదలకు ఇళ్లపట్టాలు ఇస్తే, మరలా రేపుకోర్టు తీ ర్పులు వ్యతిరేకంగా వస్తే వారేంచేయాలనే ఆలోచనకూడా ఈముఖ్యమంత్రికి లేకపోవడం సిగ్గుచేటు. రాజధా నిప్రాంతలోని కౌలురైతులకు కౌలు డబ్బులు ఇవ్వలేని పనికిమాలిన ప్రభుత్వం పేదలకుఇళ్లపట్టాలు ఇచ్చి, ఇళ్లు కడుతుందా? రాజధానిప్రాంతంలోని ప్రజల మధ్య లేనిపోని తగాదాలు పెట్టడానికే జగన్ ఇలాంటి తెలివిమాలిన పనులుచేస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి చెబుతున్నఆర్-5 జోన్ ను చంద్రబాబుగారి హయాంలో పరిశ్రమల ఏర్పాటు కు కేటాయించడం జరిగింది. సీ.ఆర్.డీ.ఏ మాస్టర్ ప్లాన్ లో పేర్కొనవిధంగా ఆర్-5 జోన్ అనేది నవనగరాల్లో ఒకనగరం. పేదలకోసం చంద్రబాబుగారు ఆర్-3జోన్లో భూమికేటాయిస్తే, దాన్నికాదని జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఆర్-5లో కేటాయించడం రాజకీయాలకోసం కాదా? జగన్మోహన్ రెడ్డికి నిజంగాపేదలపై అంత అభిమానమే ఉంటే, చంద్రబాబు పేదలకోసం కట్టిన 5వేల టిడ్కోఇళ్లతోపాటు, మరో10వేలఇళ్లు కట్టొచ్చు. అదిచేతగాదు. రాజధానిప్రాంతపరిధిలో ని పేదల్ని కాదని, ఎక్కడో గుంటూరు, మంగళగిరి, ఇతరప్రాంతాల్లోని పేదలకు రాజధానిలో ఇళ్లస్థలాలు ఇవ్వడం ఏమిటి? ఆయాప్రాంతాల్లో ఉండేవారికి అక్కడే ఇళ్లనిర్మాణంచేయాలన్న ఆలోచన జగన్ ఎందుకు చేయడన్నారు.ఒక పక్కరాజధానిని నిలువునా నాశనంచేసి, మరోపక్క రాజధానిలో భూములిస్తే,పేదలు అక్కడ ఎలా బతకుతారు? ఎక్కడో ఉండేవారిని తీసుకొచ్చి, ఇక్కడ రాజధానిప్రాంతంలో పెట్టి, స్థానికంగా ఉండేవారితో గొడవలు పెట్టాలన్నదే జగన్మోహన్ రెడ్డి కుట్ర, కుతంత్రం. రాజధాని ప్రాంతంతో సంబంధం లేనివారు, రాజధాని ప్రాంతవాసులు తన్నుకుచస్తుంటే, చోద్యంచూస్తూ తన వికృతరాజకీయాలు అమలుచేయాలన్నదే జగన్ దుర్మార్గపు ఆలోచన. హైకోర్ట్ చీఫ్ జస్టిస ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ఫుల్ బెంచ్ గతంలో ఇచ్చిన తీర్పులోని పేరానెంబర్ -232లో ఏముందో పరిశీలించకుండా, జగన్ ప్రభుత్వం నిన్నటితీర్పు, తమకు అనుకూలంగా వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు. రాజధాని మాస్టర్ ప్లాన్ ఎక్కడా మార్చడానికి వీల్లేదని హైకోర్ట్ ఫుల్ బెంచ్ గతంలోనే చాలాస్పష్టంగాచెప్పింది. 30-09-2016 నుంచి 27-01-2017మధ్య ఏపీ సీ.ఆర్.డీ.ఏ ఇచ్చిన నోటిఫికేషన్స్ ప్రకారం రాజధాని నిర్మాణానికి రైతాంగం ఇచ్చిన 33వేలఎకరాల్లో ఎక్కడా మాస్టర్ ప్లాన్ డీవియేట్ అ వడానికి వీల్లేదని హైకోర్ట్ ఫుల్ బెంచ్ చాలాస్పష్టంగా చెప్పింది. కానీనిన్నహైకోర్ట్ ఇచ్చిన తీర్పు చాలావిచారకరం. దానిపై మేం మాట్లాడం. కేవలం కుట్రపూరిత మైనఆలోచనలతోనే జగన్ రాజధానిలో రావణకాష్టాన్ని ఆరనీయకుండా చలికాచుకుంటున్నాడు. అధికారంలోకి వచ్చిన 4ఏళ్లలో పేదల్నిదోచుకున్న జగన్మోహన్ రెడ్డి, పేదల్ని ఉద్ధరిస్తాననడం సిగ్గుచేటు. వైసీపీనేతలు, మంత్రులు ఊరికే విషప్రచారంచేయడం తప్ప, ఏ అంశంపై కూడా బహిరంగచర్చకు రారు. కోర్టులు ఇచ్చిన తీర్పులపై మాట్లాడటం సరికాదు. కానీ మాకు, మా పార్టీకి న్యాయవ్యవస్థపై పూర్తినమ్మకం ఉంది. జగన్ ఎన్నికుట్రలు, కుయుక్తులు పన్నినా ఆయన పన్నాగాలు పారవు. రాజధాని రైతుల దెబ్బ ముఖ్యమంత్రి త్వరలోనే రుచి చూడబోతున్నాడు." అని ఆనంద్ బాబు హెచ్చరించారు.

# డిప్యూటి సీఎం స్వామికి రాజకీయ సన్యాసం తప్పదు!

- స్వంత పార్టీలోనే తిరుగు బాటు, బాబు గాలిలో కొట్టుకు పోతారు
- డా ఎన్ బి సుధాకర్ రెడ్డి జోస్యం



కుట్రలు, కుతంత్రాలు, అవినీతికి అలవాటైన డిప్యూటీ సిఎం నారాయణ స్వామికి రాజకీయ సన్యాసం తప్పదని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గాలిలో ఆయన కొట్టుకుని పోతారని చెప్పారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన స్వామి నియోజక వర్గంలో చెప్పుకో దగ్గ ఒక అభివృద్ధి పని చేయలేదని చెప్పారు. చంద్రబాబు తలపెట్టిన ఎన్టీఆర్ జలాశయం నుంచి 32 చెరువుల అనుసంధానం బుట్టదాఖలు అయ్యిందని అన్నారు. పర్యాటక కేంద్రమైన పులిగుండు అభివృద్ది అటక ఎక్కిందని చెప్పారు. వెదురుకుప్పం డిగ్రీ కళాశాల భవనాలు ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేమన్నారు. కార్వేటినగరం బై పాస్ రోడ్డు ఫైలు చెదలు పట్టిందని ఎద్దేవా చేశారు. దేవలం పేట మార్గంలో వెదురుకుప్పం, ఎస్ ఆర్ పురం మండలాల మధ్యలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయాలన్న ప్రజల కోర్కెను పట్టించుకోవడం లేదన్నారు. అయితే అక్రమ మద్యం, ఇసుక మాఫియా ఇతర అక్రమార్కుల కొమ్ముకాసి కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఆయన అవినీతి అక్రమాలు విపరీతం కావడం వల్లనే స్వంత పార్టీలో తిరుగుబాటు మొదలయ్యిందని తెలిపారు. పెనుమూరు మండలంలో ఎంపిపి, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులే ఆయనపై విమర్శలు చేస్తున్నారని చెప్పారు. పాలసముద్రం ఎంపిపి అయన గపగడపకు కార్యక్రమాన్ని బహిష్కరిం చారని అన్నారు. కార్వేటినగరం మండలంలో కొందరు ఎంపీటీసీలు, సర్పంచులు రాజీనామా లకు సిద్ధమవుతున్నారని తెలిపారు.

స్వంత చెల్లెళ్ళ కుమారులే ఆయన అవినీతి, నియంతృత్వ పోకడలపై విమర్శలు చేసిన విషయం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు జి డి నెల్లూరులో టిడిపి అభ్యర్థిగా ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా 50 వేల మెజారిటీ సాధిస్తారని సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ప్రాణాలు కాపాడే ప్రథమ చికిత్స కిట్లు

## దేగల ప్రభాకర్




ప్రమాద సమయాల్లో ప్రాణాలు నిలపాలంటే ప్రథమ చికిత్స ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు, 7 హిల్స్ ఫార్మసీ సంస్థ అధినేత, దేగల ప్రభాకర్ చెప్పారు. గుంటూ రు జిల్లా పరిధిలో ఉన్న ఆర్టీసీ సంస్థ లో ఉన్న అన్ని బస్సులకు ఫస్ట్ ఎయిడ్ కిట్ లను శనివారం ఆయన పంపిణీ చేశారు. గుంటూరు డిపోలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డిపో -2 మేనేజర్ షేక్ అబ్దుల్ సలాం తో కలిసి 500 ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సందర్భాలలో ప్రథమ చికిత్స చెయ్యని కారణం గా ప్రాణాపాయం సంభవిస్తుంటుందన్నారు .అలాంటి ప్రాణాపాయ సమయంలో ప్రాణాలను కాపాడేందుకు ప్రథమ చికిత్స అనివార్య మన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే హాస్పిటల్ కి తరలించే లోపు ప్రాథమిక చికిత్స అందించడం వల్ల ప్రాణ నష్టం జరగకుండా కాపాడ వచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది, ప్రయాణికుల ఆరోగ్య దృష్ట్యా ప్రతి బస్సు కి ఫస్ట్ ఎయిడ్ కిట్ ప్రంపిణి చెయ్యడం జరిగిందన్నారు. ఇలాంటి సేవ కార్యక్ర మాలు చెయ్యడంలో తాను, 7 హిల్స్ సంస్థ ఎపుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. ఎప్పుడు, ఎలాంటి అవసరం వచ్చిన అందు బాటులో ఉంటనని ఈ సందర్భంగా ప్రభాకర్ పేర్కొన్నారు.

# జగన్ పాలనలో బీసీలకు అడుగడుగునా అన్యాయమే

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర




బీసీలకు చేసిన మేలు ఇదీ అని చెప్పుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఉంది. మంత్రులకు తమ శాఖ ఏదో తెలియదు. బీసీలకు ఏం చేశారని ప్రశ్నిస్తే తెల్లముఖం వేసి, తెల్లవారు జామునే అరెస్టులు చేస్తున్నారు. చదువులు, సంక్షేమం, రాజకీయ అవకాశాలు, ఆర్థిక ప్రయోజనాలు, సామాజిక అభివృద్ధి నిలిపివేసి అడుగడుగునా అణగదొక్కుతునునారు. ఎన్టీఆర్ రద్దు చేసిన పటేల్ పట్వారీ వ్యవస్థను, పెత్తందారీ దురాగతాలను తిరిగి ఏర్పాటు చేసేలా జగన్ రెడ్డి నడుచుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన జరిగిన వడ్డెర, పాల ఏకరి/ఏకిల సాధికార సమితుల కన్వీనర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం మండీ ఓటర్లుగా మాత్రమే ఉన్న బీసీలకు ఎన్టీఆర్ వచ్చాకే గుర్తింపు వచ్చింది. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వృద్ధిలోకి వచ్చారు. పటేల్ పట్వారీ, మున్సబు కరణాల పెత్తందారీ విధానాలను రద్దు చేయడం ద్వారా స్వతంత్రంగా బ్రతికేలా ఎన్టీఆర్ చేశారు. కానీ జగన్ రెడ్డి.. తిరిగి బీసీలను బాంచన్ దొరా అనేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. తెలుగుదేశం ప్రభుత్వం బీసీలను వృద్ధిలోకి తీసుకురావాలనే లక్ష్యంతో చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, రెసిడెన్షియల్ స్కూల్స్, విదేశీ విద్య వంటి పథకాలు అమలు చేశారు. జగన్ రెడ్డి ఆ పథకాలన్నీ నిలిపివేసి చదువుకోకుండా, అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారు. ఆర్థికంగా వృద్ధి చెందేందుకు ఉద్దేశించిన కార్పొరేషన్ల ద్వారా టీడీపీ ప్రభుత్వం సుమారు 4లక్షల మందికి స్వయం ఉపాధి రుణాలిస్తే.. జగన్ రెడ్డి అన్నీ నిర్వీర్యం చేశారు. చేతివృత్తుల వారికి అండగా నిలిచేలా ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించాం. వడ్డెరలకు యంత్రాలిచ్చి, గనులు కేటాయించి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పాటు అందించాం. బీసీలను అభివృద్ధి చేసేందుకు ఉపయోగించాల్సిన సబ్ ప్లాన్ నిధుల్ని దుర్వినియోగం చేశారు. ఎన్టీఆర్ ఇచ్చిన రిజర్వేషన్లతో బీసీల్లోని కొన్ని కులాలు రాజకీయంగా అభివృద్ధి చెందాయి. రాజకీయాల్లో ప్రాతినిధ్యం లేని కులాలన్నింటినీ రాజకీయంగా గుర్తింపు ఇవ్వడమే లక్ష్యంగా సాధికార సమితుల్ని ఏర్పాటు చేశాం. 73 సంవత్సరాల వయసులో చంద్రబాబు రోడ్లపై ప్రజల కోసం తిరుగుతున్నపుడు మనం ఎందుకు ప్రజల్లోకి వెళ్లకూడదు? మనమంతా గ్రామస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలి. వాటినే మేనిఫెస్టోలో ఏర్పాటు చేద్దాం. హక్కుగా అన్నింటినీ డిమాండ్ చేసి సాధించుకుందామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ.. సోషల్ మీడియా అనేది ప్రస్తుతం అత్యంత ప్రభావవంతమైన సాధనం. ఎంతగా సద్వినియోగం చేసుకుంటే అంతగా మనం ప్రజల్లోకి వెళ్లడమే కాకుండా, ప్రజలకు జగన్ రెడ్డి అరాచకాలు కూడా వివరించే అవకాశం దొరుకుతుంది. ఒకప్పుడు ఎవరో ఏదో రాస్తే దాన్నే ప్రజలు చదివి నిజం అనుకునేవారు. కానీ ఇప్పుడు టెక్నాలజీ మారింది. మనం చెప్పాలనుకున్నది నేరుగా ప్రజలకు తెలియజేసే అవకాశం వచ్చింది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సాధికార సమితుల్లోని సభ్యులు ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. హెచ్.ఆర్.డి. సభ్యుడు ఎస్.పి.సాహెబ్ మాట్లాడుతూ..సంక్షేమం పేరుతో జగన్ రెడ్డి అంకెల గారడీ చేయడం తప్ప.. సంక్షేమం రాష్ట్రంలో ఎక్కడుంది? ఒక కుటుంబానికి సంవత్సరానికి రూ.10 వేలు చేతిలో పెట్టి నిత్యావసర వస్తువుల దరలు పెంచి, పన్నులు పెంచి ఏటా లక్షకు పైగా లాగేస్తున్నాడు. ఇదేనా సంక్షేమం? పనిముట్లు అందించి, సబ్సిడీలు అందించి, స్వయం ఉపాధి కల్పించి సొంత కాళ్లపై నిలబడేలా చేస్తేనే వారు, వారి పిల్లలు భవిష్యత్తులో మెరుగైన జీవనం సాగిస్తారు. అలా కాకుండా డబ్బులు పంచాను అదే సంక్షేమం అనడం ఏ విధమైన సంక్షేమం అవుతుందో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఈ రోజు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వడ్డె వెంకేట్, పాల ఏకరి/ఏకిల సాధికార సమితి కన్వీనర్ జి.శివ ప్రసాద్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి వీరాస్వామి సహా పలువురు బీసీ నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని జగన్ రెడ్డి, నియోజకవర్గాన్ని శ్రీనివాస్ రెడ్డి దోచుకుంటున్నారు : చదలవాడ



రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని డాక్టర్ చదలవాడ ఆరోపించారు. అవినీతి చక్రవర్తి జగన్ రెడ్డి పాలనలో ఎమ్మెల్యేలు సామంత రాజులుగా సహజ వనరులను,అమాయకులను బెదిరించి దోచుకుంటున్నారని మండిపడ్డారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైసీపీ గ్రామ స్థాయి కార్యకర్త నుంచి నియోజకవర్గ స్థాయి నాయకుడి వరకు టార్గెట్లు పెట్టి జె.టాక్స్ లు వసూలు చేయిస్తూ వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుని బినామీ పేర్లతో ఆస్తులు కొనుగోలు చేశారన్నారు. వెంచర్ల మాటున ప్రభుత్వ భూమిని,సంక్షేమ పథకాల లబ్ధిదారుల వద్ద కూడా వాలంటీర్లతో గోపిరెడ్డి మామూలు వసూలు చేయించారన్నారు. భూ తగాదాలను సృష్టించి సెటిల్మెంట్లు పేరుతో బలవంతంగా భూములు గుంజుకున్నారన్నారన్నారు.

2024 ప్రజల మద్దతుతో టీడీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచకాల పై నరసరావుపేటలో గోపిరెడ్డి అవినీతి సంపాదన పై విచారణ జరిపించి దోచుకున్న ప్రతి ఒక్క రూపాయిని తిరిగి వసూలు చేసి పేద ప్రజలకు పంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ చేతిలో దగా పడ్డ దళిత జాతి

మచిలీపట్నం నియోజకవర్గం చిన్న కానూరు , ఉసలపద్దాల వారి పాలెం లో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వైసిపి పాలనలో దళితులకు జరిగిన అన్యాయంపై దళితవాడలో "జగన్ రెడ్డి చేతిలో దగాపడ్డ దళిత జాతి" అనే కార్యక్రమం పై ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో దళితులకు ఇచ్చిన అనేక పథకాలను ఈ ప్రభుత్వం రద్దుచేసి దళితులను నట్టేట ముంచింది. వేలకోట్ల ఎస్.సి. సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకు లింకు లోన్ రద్దు చేశాడు. మాస్క్ అడిగినందుకు నర్సీపట్నంలో దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్ ను వెంటాడి వేధించి చంపేశారు అని వారు వాపోయారు.

ఈ కార్యక్రమంలో ఏసీ సెల్ నాయకులు మద్దాల బాబురావు , దేవరపల్లి అనిత,లింగం విజయ్ , శతానంద కిషోర్,వసంత కుమారి .నాగమ్మ, శీకాంత్,కమ్మిగంటి అశోక్,పాస్టర్ రమేష్, అడ్డాల రామాంజనేయులు, ఊసల శ్రీను,మరియు రెండు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీతాలు పెన్షన్ అసమర్ధ ప్రభుత్వం: ఎమ్మెల్సీ అశోక్ బాబు



రాష్ట్రంలోని పెన్షనర్లకు ఇప్పటికీ ప్రభుత్వం జీతాలు ఇవ్వలేదని. ఉద్యోగులు. పెన్షనర్లకు జీతా లు ఇవ్వలేని స్థితిని అవమానంగా భావించేపరిస్థితిలో ప్రభుత్వంలేదని. ఇంకా సిగ్గులేకుండా తమచర్యల్ని సమర్థించు కుంటోందని. ఉద్యోగులకు జీతాలు కాస్త ఆలస్యంగాఇచ్చినా వారి బాధలేవో వారుపడతారుగానీ. జీవితచరమాంకంలో ఉన్న పెన్షన ర్లకు మాత్రం ప్రభుత్వం జీతాల చెల్లింపులోచేసే జాప్యం వారికి దినదినగండమేనని టీడీపీఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు ఆవేదన వ్యక్తంచేశారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడాతూ పెన్షన్ దారులకు సకాలంలో జీతాలు ఇవ్వకుంటే వారు ఎలా బతుకుతారనే ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరం. 6వ తేదీ వచ్చినా పెన్షన్ దారులకు జగన్మోహన్ రెడ్డి జీతాలు ఇవ్వలేదు. "పిల్లలకు దూరంగా బతికే పెన్షన్ దారులకు ప్రభుత్వం సకాలంలో ఇచ్చే జీతాలే జీవనా ధారం. ప్రభుత్వం వారికిచ్చే జీతాల్ని ఆలస్యం చేయడమంటే ముమ్మాటికీ వారిని ఇబ్బంది పెట్టడమే. రాష్ట్రంలో 4లక్షలమంది పెన్షనర్లుంటే, 6వ తేదీ వచ్చినా ఒక్కరికికూడా ఈ ప్రభుత్వం జీతాలు ఇవ్వవలేదు. జీతాలు ఇవ్వాలంటే జగన్ ప్రభుత్వానికి అప్పులే దిక్కు అయ్యాయి. అప్పులు పుట్టకపోతే ప్రభుత్వ ఉద్యోగులు. పెన్షన్ దారులకు ప్రభుత్వం శఠగోపం పెట్టే పరిస్థితి. అప్పులకోసం ప్రభుత్వపెద్దలు ఇప్పటికీ ఢిల్లీచుట్టూ తిరుగుతూనే ఉన్నారు. రాష్ట్రఉద్యోగులు. రిటైర్డ్. ఎగ్జిస్టింగ్ ఉద్యోగులకు రాష్ట్రసచివాలయంలో వైద్యసేవలకోసం ఏర్పాటుచేసిన క్లినిక్ లో కూడా ఈ ప్రభుత్వం మందులు ఏర్పాటుచేయలేని హీనస్థితిలో ఉంది. మందులకు అవసరమైన అమౌంట్ ను కూడా ఈప్రభుత్వం క్లియర్ చేయకపోవడం బాధాకరం. క్లినిక్ లో మందులసమస్యను ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదు.

పెన్షనర్లకు జీతాలుఆలస్యంగా ఇస్తున్న ప్రభుత్వం, వారి మెడికల్ బిల్లుల్ని కూడా పెండింగ్ లోపెట్టి. సరైనవైద్యసేవలు లేకుండాచేసి వారిజీవితాలతో ఆటలాడుతోంది. పెన్షనర్లకు సంబంధించి మెడికల్ రీయింబర్స్ మెంట్ నిధుల్ని కూడా ప్రభుత్వం చెల్లించడంలేదు. దాంతో చాలామంది పెన్షనర్లు సరైనవైద్యసేవలు పొందలేక నానాఅగచాట్లు పడుతున్నారు. ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ని ప్రభుత్వం ఆరోగ్యశ్రీలో కలపడం కూడా ఉద్యోగులు. పెన్షనర్ల కు నాణ్యమైన వైద్యసేవల్ని దూరంచేసిందనే చెప్పాలి. ఆరోగ్యశ్రీ అనేది ప్రజలకోసం ప్రభుత్వం ఉచితంగా అందించే వైద్యసేవల పథకం. దానిలో ప్రభుత్వఉద్యోగులు, పెన్షనర్ల వైద్యసేవల పథకం కలపడం ముమ్మాటికీ వారికి అన్యాయం చేయడమే. ఉద్యోగులు, పెన్షనర్లు వారిఆరో గ్య సమస్యలకు సంబంధించి ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని బిల్లులుపెడుతుంటే. ప్రభుత్వం వాటిని కూడా క్లియర్ చేయడంలేదు. 4లక్షల ఉద్యోగులు. 4లక్షల పెన్షనర్లకు సంబంధించిన ఆరోగ్య బిల్లులకు సంబంధించి ప్రభుత్వం కొన్నివందల కోట్లు నిలిపివేసింది. సకాలంలో జీతాలు. పెన్షన్లు ఇవ్వకుండా, వైద్యసేవలకు సంబంధించిన బిల్లుల్నికూడా చెల్లించకుండా ప్రభుత్వం ఉద్యోగులు. పెన్షనర్ల జీవితాలతో ఆటలాడుకుంటోంది. అప్పులుతేవడం, ఉత్తుత్తి సంక్షేమంపేరుతో బటన్ నొక్కడం అప్పులకు రీపేమెంట్ చేయడం. జగన్మోహన్ రెడ్డి ఈ మూడు పనులకే పరిమితమయ్యాడు. రైతులసమస్యలు, మహిళలభద్రత, రాష్ట్రాభివృద్ధిని జగన్ పూర్తిగా విస్మరించాడు. ప్రజలకు సంక్షేమం చేస్తున్నామని, బటన్ నొక్కుతున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి, వైసీపీప్రభుత్వం మూడేపనులు చేస్తోంది. అప్పులు పుడితే జీతాలు పెన్షన్లు ఇవ్వడం, ఉత్తుత్తి సంక్షేమంపేరుతో బటన్ నొక్కడం, అప్పులకు రీపేమెంట్ చేయడం మాత్రమే చేస్తోంది. ఈ మూడుపనులు తప్ప జగన్ ప్రభుత్వానికి మరోపనిలేకుండా పోయింది. తీసుకున్న అప్పులకు సంబంధించి రీపేమెంట్ చేయకపోతే మరలాఅప్పులు పుట్టవన్న భయంతోనే ఆమూడో పనిచేస్తున్నారు. లేకపోతే అదికూడా చేయరు. ఒకపక్క అకాలవర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతే, ముఖ్యమంత్రిగానీ, ప్రభుత్వంగానీ వారిముఖంచూసింది లేదు. మరోపక్క తమసమస్యల పరిష్కారంకోసం ఉద్యోగులు సమ్మెచేస్తామని చెబుతుంటే తూతూమంత్రంగా వారిని ఉపశమింప చేస్తున్నారు. ఉద్యోగులపక్షాన పోరాడాల్సిన ఉద్యోగ సంఘాలనేతలు ఉత్తుత్తిప్రగల్భాలు, ఊకదంపుడు ఉపన్యాసాలకే పరిమితమవుతున్నారు. విచిత్ర నాయకత్వంతో ఉద్యోగులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోపక్క పెన్షనర్లు వయసు డిగిపోయి ప్రభుత్వాన్ని నిలదీయలేనిస్థితిలో ఉన్నారు. ఏమీచేయలేరనే ప్రభుత్వం పెన్షనర్ల ను పట్టించుకోవడంలేదా అనిపిస్తోంది.

ఉద్యోగులు. పెన్షనర్లు తీసుకునే నిర్ణయాల ఫలితాలుఎలాఉంటాయో ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో చూస్తారు. రాష్ట్రప్రజలు, ఉద్యోగులుచేసుకున్న దౌర్భాగ్యానికి మూల్యమే ఈప్రభుత్వ విధానాలు అని చెప్పకతప్పదు. గతంలో ఫలానారాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని చెప్పుకునేవాళ్లం కానీ ఇప్పుడు మనమే కళ్లముందు చూస్తున్నాం. ముఖ్యమంత్రి బటన్ నొక్కుళ్లపై పెట్టేశ్రద్ధలో సగమైనా ఉద్యోగులు, పెన్షన్ దారులసమస్యలపై పెట్టాలని విజ్ఞప్తిచేస్తున్నాం. ప్రజలకు చేసేవి పాలకులు వారు ఇచ్చిన హామీల్ని, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేసేవి. కానీ ఉద్యోగులు, పెన్షన్ దారులకు ఏప్రభుత్వమైనా ఎప్పుడూ ఇచ్చేదే ఇస్తుంది. వారికివ్వాల్సినదానిలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం ఏప్రభుత్వానికి మంచిదికాదని హెచ్చరిస్తున్నాం. అధికారంలో ఉన్నామని. తమను ఎవరూ ప్రశ్నించలేరు అనుకునే ముఖ్యమంత్రికి సరైనసమయంలో సరైన విధంగా ఉద్యోగులు, పెన్షన్ దారులు తిరుగు సమాధానం చెబుతారు. రాబోయేరోజుల్లో వారి నిర్ణయాల తాలూకా ఫలితాల్ని ముఖ్యమంత్రి, ఆయనప్రభుత్వం కచ్చితంగా అనుభవించి తీరతాయి. రాష్ట్రాన్ని చీకటికూపంలోకి నెట్టిన ముఖ్యమంత్రి, ఆర్థికంగా సామాజికంగా అన్నివ్యవస్థల్ని నాశనంచేశారు. ప్రభుత్వం తక్షణమే పెన్షన్ దారులకు చెల్లించాల్సిన పెన్షన్లుచెల్లించాలి." అని అశోక్ బాబు డిమాండ్ చేశారు.

## సర్పంచుల నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్






ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ ముత్యాలరావు పిలుపు మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు ఆధ్వార్యంలో పార్టీలకు అతీతంగా 90 మంది సర్పంచులు గుంటూరులోని కొరిటపాడు గాంధీబొమ్మ సెంటర్ నుంచి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు సుమారుగా 8600 కోట్ల రూపాయలను దారిమళ్లించి గ్రామ పంచాయతీలలో అభివృద్ధి జరగకుండా అడ్డుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మంచి బుద్ది కలగాలని, గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాదించాలని, గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ ఉల్లంఘున చేస్తున్న ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలను రక్షించి వాటి అభివృద్ధికి పాటు పడాలని కొరుతూ అంబేడ్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అభివృద్ధి చేయలేని తమచేతగానితనాన్ని, జగన్మోహన్ రెడ్డి అవినీతిదాహానికి బలవుతున్న గ్రామాలను కాపాడలేని తమ అసమర్ధతను తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలు మన్నించాలని కోరుతూ, పట్టిచేరుకూరు మండలం కాట్రపాడు సర్పంచి శివ శంకరరావు, కోయవారిపాలెం సర్పంచి నాగమల్లేశ్వరరావు శిరోముండనం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావేళ్ళ సుధాకర్,యలవర్తి లక్ష్మీ,గోగినేని వసుధ, సర్పంచులు సంఘం ఉపాధ్యక్షుడు దారా వెంకట్రావు (అనంతవరప్పాడు సర్పంచి), గూండాలపాడు సర్పంచి సర్పంచులు సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదబాబు, సంఘం జిల్లా కార్యదర్శి, ఉప్పలపాడు సర్పంచి కర్నాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో తోపుడు బండ్లను అందజేసిన టీడీపీ నేతలు

### చిరు వ్యాపారులకు నారా లోకేష్ చేయూత



పెద్దవడ్లపూడి గ్రామంలో చిరు వ్యాపారులు షేక్ నాగూర్ బీ, వడ్డే పుల్లారావులకు నారా లోకేష్ సహకారంతో తోపుడు బండ్లను టీడీపీ నేతలు అందజేశారు. మంగళగిరి మండలం, పెదవడ్లపూడి గ్రామంలో అద్దె తోపుడు బండ్లపై చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న షేక్ నాగూర్ బీ, వడ్డే పుల్లారావులకు సొంతగా బండిని అందజేయాలని నారా లోకేష్ కి పెట్టుకున్న అర్జీ మేరకు తోపుడు బండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య,టీడీపీ సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు, షేక్ అమీర్ బెగ్,బోయపాటి రమేశ్, మినిగల వెంకటేష్, జవ్వాది ఆంజనేయులు, కంచర్ల బుల్లబ్బయ్, సుబ్బయ్య, బుర్ర ధనరాజ్, బావన సాంబయ్య, అన్నే ప్రసాద్, ఓంకార్, ముసునూరు పుల్లయ్య, కోయూరజ్, గౌస్, భాషా, వెంకటేశ్వరరావు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## రాష్ట్రీయం



కుంటిసాకులతో 6 లక్షల పెన్షన్లు తొలగించడం సిగ్గుచేటు. అభాగ్యుల నోళ్లు కొట్టారు. సైకో పాలనలో బాధితులుగా మారిన పేదల కన్నీటి ప్రవాహంలో ఈ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# అనంతబాబుకు మర్యాదలు చేయడం సిగ్గుచేటు

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ సెల్ సమావేశం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊతకోట నాగేశ్వరావు అధ్యక్షతన అమలాపురంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొద్దకు నారాయణరావు (బాలు) పాల్గొని మాట్లాడుతూ.. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యంని చంపేసి, శవాన్ని డోర్ డెలివరీ చేసి దళితుల హృదయాలను గాయపరిచి, అవమానించడమే కాకుండా, రంపచోడవరం ఏజెన్సీలో గిరిజనుల హక్కులను . సంపదను దోచుకుంటున్న ఎమ్మెల్సీ అనంతబాబును ఇటీవల జరిగిన స్థానిక మంత్రి పినిపే విశ్వరూప్ తన గృహప్రవేశానికి ఆహ్వానించి అతిథి మర్యాదలు చేయడం సిగ్గు చేటన్నారు. అలాగే రాష్ట్రంలో జగన్ నాలుగు సంవత్సరాల పాలనలో దళితులపై ఇంతవరకు జరిగిన హత్యలు, దాడులు, హత్యాచారాలుపై వైసీపీ మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ కనీసం పట్టించుకోకపోవడం, నోరువిప్పకపోవడం సిగ్గు చేటని, రాష్ట్రంలో ఉన్న దళితులు యొక్క హక్కులను ప్రభుత్వం కాలరాస్తున్నదుకు, దళితుల యొక్క 22 సంక్షేమ



పథకాలను రద్దు చేసినందుకు దళిత జాతి యావత్తు మీ ఓటమికోసం ఎదురు చూస్తున్నారని విమర్శించారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అంతబాబుని విశ్వరూప్ తన గృహప్రవేశానికి పిలవడం దళిత జాతిని అవమానించడమే అని, విశ్వరూప్‌కు సిద్ధాంతాలే లేవని, పదవి కోసం ఎంతకైనా దిగజారిపోయేలా ఆయన తీరు ఉంది అని విమర్శించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పొలమూరి ధర్మపాల్ మాట్లాడుతూ.. విశ్వరూప్ యొక్క అసమర్థ అవినీతి పరిపాలన వల్ల కోనసీమ కేంద్రం అయిన అమలాపురంలో దళితుల పరువు నిర్ణయాలు, మర్యాదలు అనేవి మంటగలిసిపోతున్నాయి అని, ఆయన ఒక్కడు తీసుకొనే నిర్ణయాలు వల్ల అన్ని పార్టీల్లో ఉన్న మొత్తం దళిత జాతి అవమానాలు పడాల్సి వస్తుందని విమర్శించారు. అలాగే బత్తుల ప్రసాద్ మాట్లాడుతూ.. అమలాపురం ఉన్న అంబేద్కరిజం అంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితుల్లో ఎంతో గౌరం ఉండేది అని, కానీ అమలాపురం లో విశ్వరూప్ ఆడుతున్న కుటిల రాజకీయం వలన అమలాపురం అంటే లో ఉన్న గౌరవం పోయింది అని విమర్శిచారు. అమలాపురం కేంద్రం లో నాటి బివి రమణయ్య, పొలమూరి బాలకృష్ణ, బొజ్జా అప్పలస్వామి, బొజ్జా తారకం వంటి దళిత ఉద్దండులు దళిత జాతి గౌరవాన్ని పెంచి పోషించారని అలాంటి దళిత జాతి కీర్తిని విశ్వరూప్ కుటుంబం యొక్క రాజకీయ స్వార్థంతో అవమానాలు పడాల్సి వస్తుంది అని విమర్శించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు కన్నీడి. రమేష్, మండల. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంచే వెంకన్నబాబు, నేమ తారక్, ఆకుమర్తి రమేష్, ముత్తబత్తుల రమణ, కుంచే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె కోటపాడు మండలం గుల్లిపల్లి గ్రామంలో శనివారం జరిగిన ఇదేమి ఖర్మ రచ్చబండ కార్యక్రమ లో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ విధానాల మూలంగా నిరుద్యోగ యువత, రైతులు, దళిత, గిరిజన వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి పీవీజీ కుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాళ్లపల్లి దేముడు, ఎంపీటీసీ కసిరెడ్డి దేముడుబాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాళ్లపల్లి శ్రీరామమూర్తి, తంగేటి శ్రీను, కడుపుట్ల గంగరాజు, చౌడువాడ దేముడు, చౌడువాడ ఎర్రయ్య, బండారు గోవిందా, తదితర నాయుకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దొంగ పట్టాలు కుంభకోణంలోని వ్యక్తులు అరెస్ట్ చేయాలి



2018లో స్వామి నగర్లో 63 మందికి పట్టాలు ఇవ్వడం జరిగిందని, దానిని వైసిపి నాయకులు 93 పట్టాలు చేసి 30 మందికి 12 లక్షల రూపాయలు చొప్పున అమ్మడం జరిగిందని కాకినాడ రూరల్ వైవి దాస్ పేర్కొన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దొంగ పట్టాలు సృష్టించిన వారిని తక్షణమే అరెస్టు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని, సోమవారం మరోసారి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ కొండా వినాయక్, బాబ్జి, కోటి తదితరులు పాల్గొన్నారు

## 2019 నుంచి అభివృద్ధి శూన్యం: పులివర్తి వినీల్

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఎలా చేయాలో చేసి చూపిస్తామని పులివర్తి వినిల్ అన్నారు. ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో వినిల్ పాల్గొన్నారు. రామచంద్రాపురం మండలం వేప కుప్పం పంచాయతీలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినిల్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్ని ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు గురించి వివరించి వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వినిల్ మాట్లాడుతూ గ్రామాల్లో చూస్తుంటే 2019 ముందు



చేసిన అభివృద్ధి కనపడతా ముందే తప్ప ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ కనపడలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా రామచంద్రాపురం మండలంలో ఇసుక మట్టి మాఫియా కి కేరాఫ్ గా మారిపోయిందని ప్రతి ఐదు నిమిషాలకు ఒక టిప్పర్ కనపడుతూ ఉందన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీ ఈ యొక్క మాఫియాను బహిర్గతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిగుబ్బ నుంచే ప్రారంభం కావాలి



శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వచ్చే మెజారిటీ ముదిగుబ్బ మండలం నుంచే ప్రారంభం కావాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. శనివారం ముదిగుబ్బ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా సాగింది. మండలంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో ముదుగుబ్బలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయాన్ని పరిటాల శ్రీరామ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ముదిగుబ్బ మండలంలో తెలుగుదేశం పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని వారందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి ఈ సారి ఈ మండలంలో మెజార్టీ అత్యధికంగా వచ్చేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం పై టీడీపీ జిల్లా అధ్యక్షులు సమావేశం



శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం గ్రామ పంచాయతీ నాయకులతో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం గురించి శనివారం మరువపల్లిలో శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బి. కె. పార్థసారథి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే చర్చించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంపాదకీయం

పార్టీ పాటలు

# ధరలు మండిపోతున్నాయి

జగన్ ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేస్తున్నప్పుడు టీడిపి ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడుక్కార్యక్రమం మొదలుపెట్టిందని, అందులో భాగంగానే పెట్రోల్, డీజిల్ తో పాటు నిత్యవసర ధరలన్నీ పెంచేస్తున్నారని ప్రచారం చేశారు. నేను వస్తున్నాను, అన్ని వస్తువుల ధరలు తగ్గిస్తానని హామీల మీద హామీలు గుప్పించారు. అధికారంలో వచ్చిన తర్వాత మాట తప్పి, మడమతిప్పి రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని చెప్పి ప్రస్తుతం ధరలను పరుగులు పెట్టిస్తున్నారు. 2019 వైసీపీ అధికారంలోకి వచ్చేనాటికి కిలో బియ్యం 38 రూపాయలకు దొరికేవి. ఇప్పుడు వాటి ధర 55కు చేరింది. నాడు 80 రూపాయలుగా ఉన్న వంట నూనె ధర ఇప్పుడు 200లకు పెరిగింది. 75 రూపాయలుగా ఉన్న కందిపప్పు నేడు 120 రూపాయలైంది. 52 రూపాయలకు దొరికిన పెసరపప్పు ధర 150 కి చేరింది. 65 రూపాయలుగా ఉన్న సె నగపప్పు 75 రూపాయలకు చేరింది. అప్పుడు 26 రూపాయలుగా ఉన్న చక్కెర ధర దాదాపు రెట్టింపు అయింది. కిలో బెల్లం ధర అప్పుడు 48 గా ఉంటే ఇప్పుడు 80 రూపాయలు పెట్టవలసి వస్తుంది. 125 రూపాయలు దొరికే చింతపండు ధర 400 రూపాయలకు ఏక బాకింది. ఇక కూరగాయల ధరల సంగతి చెప్పనక్కర్లేదు. నాడు 200 రూపాయలు పట్టుకొని మార్కెట్ కు వెళ్తే సంచి నిండా వారానికి సరిపోయే కూరగాయలు వచ్చేవి. నేడు 500 రూపాయలు తీసుకెళ్లినా సంచి నిండడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అల్లం నుంచి బెల్లం వరకు ఇంట్లో ఉపయోగించే ప్రతి వస్తువు ధర జగన్ హయాంలో పెరిగి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఈ ధర భారంతో పేద, మధ్యతరగతి ప్రజానీకం ఇక్కట్లు చెప్పనలివి కాకుండా ఉన్నాయి. రాష్ట్రంలో వైసిపి అధికారంలో వచ్చేనాటికి కరెంట్ బిల్లు నెలకు 200 నుంచి 300 వస్తే, ఈరోజు 500 నుంచి 800 కు చేరింది. వీటన్నిటికీ తోడుగా ఇంటి పన్ను పెంచడంతోపాటు చెత్త పన్ను అదనంగా వసూలు చేస్తూ జగనన్న ప్రజలకు వాతలు పెడుతున్నాడు. పదివేల రూపాయలకు దొరికి లారీ ఇసుక ధర 40 వేలకు పెరిగి ప్రజలకు చుక్కలు చూపిస్తోంది. సంపూర్ణ మధ్య నిషేధం పేరుతో కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చి ఆ విషయాన్ని మర్చిపోయి మద్యం ధరలను విపరీతంగా పెంచేసి కుటుంబాల్లో చిచ్చు రేపారు. ధర ఎంత పెట్టి తాగుతున్న అది ఏ బ్రాండో తెలియదు, అది ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న లిక్కరో, చీప్ లిక్కరో కూడా తెలియని పరిస్థితి. ఆఖరికి పేదవాడికి అందుబాటులో వినోదం అందించాలని సినిమా టికెట్ల ధరలు తగ్గిస్తే అందరూ రకరకాలుగా మాట్లాడుకుంటున్నారని ఇలాంటి వారంతా యాంటీ పూర్ అని కామెంట్ చేసిన జగన్ ఆ నిర్ణయం అమలు లోకి వచ్చిన మూడు నెలలకే యూటర్న్ తీసుకొని అమాంతం టికెట్ ధరలు పెంచేశారు. పేదల కోసం వినోదం అని చెప్పిన ప్రభుత్వం సినిమా టికెట్ల ధరలు ఎందుకు పెంచిందో అర్థం కాని విషయం. మూడు నెలల్లోనే ఆ పేదలంతా ధనవంతులైపోయారా అన్నది ముఖ్యమైన ప్రశ్న. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రి అయిన జగన్ పదే పదే క్లాస్ వార్ (పేద,ధనిక ) గురించి మాట్లాడుతుంటే దయ్యాల వేదాలు చెల్లించినట్లు ఉంది. అందుకే ఆయన పేదోళ్ల నిత్యావసరాల విషయంలో తీసుకుంటున్న తుగ్లక్ నిర్ణయాలే నిదర్శనం. వైసిపి హయాంలో ఇలా ఇష్టారీతిన పెంచిన నిత్యవసర వస్తువుల ధరల వల్ల సామాన్యుల నెల ఖర్చు 50% పెరిగిందని వివిధ సర్వేలు తెలుపుతున్నాయి.

# జగన్ అసమర్థతతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం

జగన్మోహన్ రెడ్డి తన ఓటు బ్యాంక్ కోసం పెద్దలు మహిళల తోపాటు, అభంశుభం తెలియని విద్యార్థుల జీవితాలతో కూడా ఆటలాడు కుంటు న్నాడని ఎమ్మెల్సీ ఓమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నిలదీశారు. ఇవ్వ గలం ప్రదేశం (పాణ్యం) ఆయన విలేకరులతో మాట్లాడారు. తనతప్పుల కు ముఖ్య మంత్రి విద్యార్థుల జీవితాల్ని బలి చేస్తున్నాడు. రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో (ఇడుపుల పాయ, ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం) దాదాపు 24వేలమంది విద్యార్థినీ విద్యార్థులు న్నారు. వారికి రాష్ట్రప్రభు త్వం ఒక్కో విద్యార్థికి ఏడాదికి విద్యా దీవెన కింద రూ.50వేలు, వసతిదీవెన కింద రూ.20వేలు చెల్లించాల్సి ఉంది. మొత్తంగా ఒక్కోవిద్యార్థికి రూ.70వేలు చెల్లించాలి. కానీ జగన్ ప్రభుత్వం విద్యాదీవెన కింద ఒక్కొక్కరికి కేవలం రూ.12,500లు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంది. ఇంకా రూ.37,500లు చెల్లించాల్సి ఉంది. వసతిదీవెన కింద కేవలం రూ.10 వేలు మాత్రమే చెల్లించిన జగన్ ప్రభుత్వం రూ.10వేలు బాకీపెట్టింది. మొత్తంగా రాష్ట్రప్రభు త్వం ఒక్కొక్కరికి రూ.47,500లు చెల్లించాల్సి ఉంది. ఇటీవల ట్రిపుల్ ఐటీ యాజమాన్యాలు, విద్యాసంస్థల డైరెక్టర్లు బకాయిలు చెల్లించాలని విద్యార్థినీ విద్యార్థులపై ఒత్తిడితేవడం ప్రారం భించారు. ప్రభుత్వం చెల్లించేవరకు తాము ఆగ లేమని, విద్యార్థినీవిద్యార్థులు తల్లి దండ్రుల్ని అడిగి తమబకాయిలు చెల్లించాలని విద్యాసంస్థల డైరెక్టర్లు ఆదేశించారు. దాంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గతంలో టీడీపీప్రభుత్వం ట్రిపుల్ ఐటీ విద్యార్థినీవిద్యార్థు లకు ఒక్కొక్కరికి ఫీజుకింద రూ.40వేలుఇచ్చేది. చంద్రబాబుగారి హయాంలో ఒక్క ట్రిపుల్ ఐటీ విద్యార్థికూడా తమకు ప్రభుత్వం బకాయిలు ఇవ్వాలని విలపించిన దాఖలాలు లేవు. జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఇవ్వాల్సిన సొమ్ము సక్రమంగా చెల్లించనందునే వారిభవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. దానికి తోడు టీడీపీప్రభుత్వంలో ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థల్లో రూ.40వే లుగా ఉన్న ఫీజు, జగన్ వచ్చాక రూ.77,600 లకుపెంచాడు. ఆ డబ్బుని కూడా సకాలంలో సక్రమంగా ఇవ్వకపోవ డంతో, విద్యార్థినీ విద్యార్థులు జీవితాలు రోడ్డునపడే దుస్థితి వచ్చింది. గతంలో విద్యాసంస్థలపై సమీక్ష చేసిన సంద ర్భంలో ఏవిద్యాసంస్థ యాజ మాన్యం అయినా ఫీజుల కింద విద్యార్థుల్ని వేధిస్తే, వారిపై క్రిమినల్ కేసులపెట్టాలని ముఖ్యమంత్రి ఉచితసలహా ఇచ్చారు. మరిప్పుడుప్రభుత్వ నిర్వహణలోని ట్రిపుల్ ఐటీలే ఫీజులకోసం విద్యార్థుల్ని వేధి స్తుంటే ముఖ్యమంత్రి ఎవరిపై కేసులు పెడతాడో సమాధానంచెప్పాలి. ట్రిపుల్ ఐటీ యాజమాన్యాలపై కేసులుపెట్టాలో, లేకతనపైనే కేసులు పెట్టాలో ముఖ్యమంత్రి చెప్పాలి. ముఖ్యమంత్రి తక్షణమే ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు బకాయిలు చెల్లించాలి. లేకుంటే ప్రభుత్వం పై పోరాటానికి టీడీపీ వెనుకాడబోదని హెచ్చరిస్తున్నాం. విద్యార్థులకు సకాలంలో ఫీజులు చెల్లించలేని అసమర్థముఖ్యమంత్రి, మరలా సిగ్గులేకుండా విద్యార్థుల్నే తప్పుపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఫీజులకోసం విద్యార్థినీవిద్యార్థుల్ని వేధించిన ట్రిపల్ఐటీ సంస్థల డైరెక్టర్లపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తున్నాం. అలానే విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిల్ని వెంటనే చెల్లించాలని, చెల్లించలేని పక్షంలో విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు అందచేసి, వారిని విద్యాసంస్థల నుంచి గౌరవంగా బయ టకుపంపాలని సూచిస్తున్నాం. ప్రభుత్వం ఇవేవీచేయని పక్షంలో విద్యార్థినీవిద్యార్థుల కోసం పోరాటంచేయడానికి వెనుకాడబోమని టీడీపీతరుపున హెచ్చరిస్తున్నాం. ఉమ్మడికర్నూలుజిల్లా అభివృద్ధిపై నారాలోకేశ్ సవాల్ విసిరిన సవాల్ పై వైసీపీనేతలు, మంత్రులు తోకముడి చారు. అకాలవర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని లోకేశ్ లేఖ రాస్తే ప్రభుత్వంలో చలనంలేదు. లోకేశ్ యువగళం పాదయాత్రలో వైసీపీప్రజాప్రతినిధులకు సవాళ్లు విసరడం.. వారు తోకముడవడం రివాజుగా మారింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో వైసీపీప్రభుత్వం చేసిన అభివృ ద్ధిపై నారాలోకేశ్ బహిరంగసవాల్ విసిరితే, అధికారపార్టీనేతలు ఎవరూ స్పందించకపోవడం చూస్తే వారు తప్పుఒప్పుకున్నట్టేనని అర్థమవుతోంది. వైసీపీప్రభుత్వం ఇంకా 9నెలలు ఉం టుంది కాబట్టి, ఉమ్మడికర్నూలుజిల్లా అధికారపార్టీనేతలు ముఖ్యమంత్రితో మాట్లాడి, ఈ 4 ఏళ్లలో జిల్లాకుజరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలి. హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుచేస్తానన్న హామీ ఏమైందో ముఖ్యమంత్రి సమాధానంచెప్పాలి. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఏమో విశాఖపట్నంలో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుచేస్తామంటారు, మరోపక్క ప్రభుత్వ న్యాయవాది ఏమో హైకోర్ట్ ని ఎక్కడికీ మార్చడంలేదని న్యాయస్థానా ల్లో అఫిడవిట్ వేస్తారు. ఇలా పొంతన లేని మాటలతో అధికార పార్టీనేతలు ఎన్నాళ్లు ఉమ్మడికర్నూలుజిల్లా ప్రజల్ని మభ్య పెడతారని ప్రశ్నిస్తున్నాం. కర్నూ ల్లో పెట్టాల్సిన జ్యుడీషియల్ అకాడమీని ఎందుకు గుంటూరుకు తరలించారో కూడా జిల్లావాసులు ముఖ్యమంత్రిని, వైసీపీనేతలు, మంత్రుల్ని నిలదీయాలని కోరుతున్నాం. కృష్ణానదీ యాజమాన్య బోర్డుని కర్నూల్లోకాకుండా విశాఖప ట్నంలో ఎందుకు పెట్టారని జిల్లా డీఆర్సీ సమావేశంలో తామునిలదీస్తే, మంత్రి బుగ్గన సాంకేతికకారణాలని సెలవి చ్చారు. ఆ సాంకేతిక కారణా లేమిటో బుగ్గన జిల్లాప్రజలకు చెప్పాలి. అవసరమైతే కర్నూలుజిల్లావాసులు, అధికారపార్టీనేతలు, మంత్రులు ముఖ్యమం త్రి చొక్కాపట్టుకొని నిలదీసి అయినాసరే, కే.ఆర్.ఎం.బీ కార్యాలయం కర్నూల్లోనే ఉండేట్లు చూడాలని డిమాండ్ చేస్తున్నాం. ఉమ్మడికర్నూలులోని ప్రతిఎకరాకు నీళ్లిస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి, రాయలసీమఎత్తిపోతల పథకాన్ని ఎప్పుడుపూర్తిచేస్తాడో చెప్పాలి. ఆ పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్నకేసులపై వాదనలకు నిష్ణాతులైన లాయర్లను నియమించి స్టేను ఎందుకు ఎత్తేయించలేదో కూడా ముఖ్యమంత్రి చెప్పాలి. తన హయాంలో కర్నూలుజిల్లా అభివృద్ధికి, అక్కడిప్రజల అవసరాలకు జగన్మోహన్ రెడ్డి 4ఏళ్లలో ఒక్క రూపాయి కూడాకేటాయించలేదు. ఉమ్మడి కర్నూలుజిల్లాకు లెక్కకుమిక్కిలి హామీలిచ్చిన జగన్, అధికారంలోకి వచ్చాక ఒక్కదాన్నికూడా నెరవేర్చలేదు. ఉమ్మడికర్నూలు జిల్లాలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధితప్ప, జగన్ వచ్చాక ఎక్కడా వీసమెత్తు పనిజరగలేదు. జగన్మోహన్ రెడ్డి తనకమీషన్ల కక్కుర్తితోనే వేదవతి నిర్మాణాన్ని అటకెక్కించారు. కేసులకు భయపడే అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణంపై అటు కర్ణాటక ప్రభుత్వాన్ని, ఇటు కేంద్రం నిలదీయ లేకపోతున్నాడు.



ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ ప్రభుత్వంలో ధాన్యం అమ్మాలంటే రైతు భార్యల పుస్తులు తాకట్టు పెట్టవలసి వస్తోంది. గత వారం రోజులుగా ధాన్యం పొలాల్లో , కళ్ళల్లో తడిసిపోతే, పట్టిన ధాన్యం మిల్లు వద్దకు తీసుకుని వస్తే ఇక్కడ తడుస్తోంది. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలి. - నిమ్మల రామానాయుడు

# రైతుల సమస్యలు పరిష్కరించుకుంటే తీవ్ర పరిణామాలు

రెండు రోజుల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. శనివారం అవనిగడ్డలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తన కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దివి ప్రాంతంలో రైతులు అతివృష్టి వచ్చిన అనావృష్టి వచ్చిన తీవ్రంగా నష్టపోయే పరిస్థితిలో ఉన్నారని గతంలో రైతులకు ఎలాంటి సమస్య వచ్చిన ప్రభుత్వాలు స్పందించి వారికి అండగా నిలిచేవని నీలం సంజీవరెడ్డి మొదలు రోశయ్య వరకు ముఖ్యమంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులకు తామున్నామన్న భరోసా కల్పించే వారిని కానీ రైతులు ఎంత నష్టపోయిన వరదలు వచ్చిన, తుఫాన్లు వచ్చిన ఇంటి నుంచి కదలని ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని బుద్ధప్రసాద్ విమర్శించారు. ఖరీఫ్ ఆరంభంలో ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను ఆర్. బి. కే ల ద్వారా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిందని కానీ కొనుగోలు చేయడానికి ఒక పోరాటం, డబ్బు కోసం ఒక పోరాటం, ఆఫ్లైన్ నుంచి ఆన్లైన్ చేయడానికి ఒక పోరాటం ఇలా ప్రతిదానికి పోరాటం



చేయడానికి సమయం సరిపోతుందని బుద్ధప్రసాద్ అన్నారు. ఆఫ్లైన్లో తోలిన ధాన్యాన్ని ఆన్లైన్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాదా అని బుద్ధప్రసాద్ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ఉద్యానవన శాఖ ఉందా లేదా అన్న అనుమానం తలెత్తుతోంది అని బుద్ధప్రసాద్ అన్నారు. మోపిదేవి మండలంలో బజ్జి మిర్చి రైతుల సమస్య ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు కనిపించడం లేదా అని బుద్ధ ప్రసాద్ ప్రశ్నించారు. 2018వ సంవత్సరంలో ఇదే తరహా సమస్య బజ్జి మిర్చి రైతులకు వచ్చినప్పుడు రైతు బజార్ల ద్వారా మొత్తం పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని ఒక్క కృష్ణాజిల్లా లోనే 3. 739 బ్యాగుల మిర్చిని కొనుగోలు చేసి రైతుకు రూ. 18. 50 లక్షలు చెల్లించామని అది కాక బోయినపల్లి, ఖమ్మం జిల్లాలకు 12. 880 బ్యాగుల మిర్చిని ఎగుమతి చేసి రైతులకు నేరుగా నగదు పడేలా చర్యలు తీసుకోవడంతో ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూసామని బుద్ధ ప్రసాద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ ఈ తరహా ఆలోచన చేయకపోవడం దురదృష్టమని బుద్ధప్రసాద్ అన్నారు

రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నిటి పైన ప్రభుత్వం వెంటనే స్పందించాలని రెండు రోజులు లోపు రైతుల వద్ద మిగిలిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయడంతో పాటు ఆఫ్ లైన్ లో తోలిన ధాన్యాన్ని సంబంధించి ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేసి రైతులకు వెంటనే వారు తోలిన ధాన్యానికి పరిహారం ఇవ్వాలని వర్షాల కారణంగా తడిసిన మొక్కజొన్నను, పసుపును మద్దతు ధరకే కొనుగోలు చేయాలని బజ్జి మిర్చి రైతుల పంటను మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో రైతులందరినీ కూడగట్టి ఉద్యమం చేస్తామని బుద్ధప్రసాద్ హెచ్చరించారు.

# పేదలకు కడుపు నింపడమే టీడీపీ సిద్ధాంతం

పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించడమే టీడీపీ సిద్ధాంతమని, అందులో భాగంగా అన్నా క్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొందు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొందు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ శనివారం 17వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్‌లో ఐదో రోజు కూడా అన్న క్యాంటీన్‌ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా



రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని. నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 470 మంది అన్నార్తులు భోజనాలు చేశారు.. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంబటి లక్ష్మిరాజ్యం , టీ యన్ ఎస్ ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు రెడ్డి శంకర్, బలివాడ ప్రసాద్, మోహన్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని మినగల్లు గ్రామంలో మధ్యాహ్నం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి హాజరయ్యారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగాల కోసం మోకాళ్లపై నిరసన



తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు శనివారం హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో తెలుగు యువత టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోకాళ్ళమీద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్ర చేస్తూ అనేక హామీలలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని హామి ఇచ్చి మరిచారన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారే తప్ప ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. జాబ్ కావాలంటే బాబు రావాలని నినాదాలు చేస్తూ మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు రెండు పంటలు వేసేలా ప్రోత్సహించాలి

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం ప్రాంతంలో గిరిజన రైతులు రెండు పంటలు వేసేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ కోరారు. ఈ మేరకు జికె వీధి లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రైతులు పండిస్తున్న పసుపు, అల్లం, పప్పు దినుసులకు సరైన గిట్టుబాటు ధర లభించక అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కట్ట లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారన్నారు. ప్రభుత్వం సైతం రైతు భరోసా కేంద్రాలద్వారా పంటలను కొనుగోలు చేయక పోవడం బాధాకరం అన్నారు ప్రస్తుతం వ్యవసాయం చేద్దామన్న పెట్టుబడులు లేక మైదాన ప్రాంతాలకు వెళ్లి వలస కూలీలుగా మారుతున్నారని అలా వెళ్లినవారిలో కొంతమంది మరణించడం, మరికొంతమంది కనిపించక పోవడం వంటివి జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. గిరిజన రైతుల సమస్యలను అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని పట్టించు కొక పోవడం



విచారకరం అన్నారు. ఇప్పటికయినా అధికారులు ప్రజాప్రతినిధులు గిరిజన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జికెవీధి మండల టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు, టి ఎన్ ఎస్ ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన టిడిపి ఇంచార్జ్

ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం శింగరపల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ దమ్మని గురువయ్య వెంకట నరసమ్మ కుమారుడు చంద్రకాంత్ మరియు కనకదుర్గ ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. మొదటగా గ్రామంలోని చెన్నకేశవ స్వామి మరియు అంకాలమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



పొరుగుదేశం చైనాతో సంబంధాలు సరిగా లేవు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున ఇరుదేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావు. సమస్యాత్మక ప్రాంతాల్లో బలగాలు వెనక్కి వెళ్లాల్సిన అవసరం లేదు.

- జైశంకర్, కేంద్రమంత్రి

# రాజౌరీలో ఆర్మీ ఆపరేషన్

**ఇద్దరు ఉగ్రవాదులు మృతి, మరొకరికి గాయాలు, పెద్దయెత్తున ఆయుధాలు స్వాధీనం**



ఇటీవలి కాలంలో జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలు మళ్లీ మొదలయ్యాయి. శనివారం రాజౌరి జిల్లాలోని కండి ప్రాంతంలో ఉగ్రవాదులతో ఆర్మీ జరిపిన ఎన్‌కౌంటర్లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. మరొక ఉగ్రవాది గాయపడి ఆర్మీ చేతికి చిక్కాడు. జమ్ము కశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో శనివారం ఆపరేషన్ కొనసాగుతోంది. ఉగ్రవాదులను ఏరివేసేందుకు జరుగుతున్న ఆపరేషన్‌లో ఉగ్రవాదులు జరిపిన పేలుడులో శుక్రవారం ఐదుగురు ఆర్మీ సిబ్బంది మరణించగా మేజర్ ర్యాంక్ అధికారి గాయపడ్డారు. జమ్ము కశ్మీర్ పోలీసులు, ఆర్మీ సమన్వయంతో రాజౌరీ సెక్టార్‌లోని కంది అటవీ ప్రాంతంలో కొనసాగుతున్న ఉమ్మడి ఆపరేషన్‌లో ఉదయం 7 గంటలకు కార్డన్‌ను మూసివేస్తున్నప్పుడు ఉగ్రవాదులను గుర్తించారు. రెండువైపులా కాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ఒక ఉగ్రవాది హతమయ్యాడు.

హతమైన ఉగ్రవాది నుంచి ఏకే-56 రైఫిల్, నాలుగు మ్యాగజైన్లు, 56 బుల్లెట్లు, ఒక 9 ఎంఎం పిస్టల్, దాని మూడు మ్యాగజైన్లు, మూడు గ్రెనేడ్లను స్వాధీనం చేసుకున్నామని, వీరి గుర్తింపు, గ్రూప్ అనుబంధం వెంటనే తెలియరాలేదని ఆయన చెప్పారు. శనివారం మధ్యాహ్నానికి ఆపరేషన్ కొనసాగుతోందని అధికార ప్రతినిధి తెలిపారు. గత నెలలో జమ్ముకశ్మీర్‌లో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఐదుగురు జవాన్లు మరణించిన విషయం విదితమే!

## బీజేపీ ఓటమికి ప్రతిసీట్లోనూ విపక్ష ఉమ్మడి అభ్యర్థి:మమత ప్రతిపాదన

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ప్రతి లోక్‌సభ స్థానంలో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని, దేశవ్యాప్తంగా ప్రతిపక్షంలో ఉన్న రాజకీయ పార్టీలను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ శుక్రవారం కోరారు. ఆమె సందేశం, ఇటీవలి నెలల్లో అనేక బీజేపీయేతర పార్టీల నాయకులతో ఆమె పలుమార్లు చర్చలు జరిపిన నేపథ్యంలో ఈ సూచన చేశారు. వచ్చే ఏడాది బీజేపీని ఎదుర్కోవడానికి ఆమె ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రయత్నించనున్నారని ఈ సూచన చెబుతోంది.

'మనం ఏకం కావాలి. కలిసి పోరాడాలి. అభ్యర్థులను 1:1 ప్రాతిపదికన రంగంలోకి దించాలి. ఒక చోట ఎవరు (రాజకీయ పార్టీ) బలంగా ఉంటే ఆ ప్రాంతంలో అభ్యర్థులను నిలబెడతారు. బీజేపీని అధికారం నుంచి



గద్దె దించాలంటే ఇది అవసర'మని ముర్షిదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ఆమె అన్నారు. తృణమూల్ చీఫ్ కొంతకాలంగా ఫార్ములాను పిచ్ చేస్తున్నారు. వచ్చే ఏడాది గెలవగల బజెపి సామర్థ్యాన్ని ప్రశ్నిస్తున్నారు మరియు నరేంద్ర మోదీ పాలన అజేయత గురించి అవగాహనను కొట్టిపారేశారు.

### ఖర్గే హత్యకు కుట్ర: కాంగ్రెస్



కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ఆయన కుటుంబాన్ని హత్య చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. బెంగళూరులో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఒక ఆడియో క్లిప్‌ను ప్లే చేసింది, చిత్తాపూర్ నుంచి బజెపి అభ్యర్థి మణికంఠ రాథోడ్ ఖర్గే కోసం అనుచిత పదజాలం ఉపయోగించారని, ఖర్గే, ఆయన కుటుంబాన్ని తొలగించడం గురించి ఇందులో వినిపిస్తున్నాయని తెలిపింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ఆయన భార్య పిల్లల హత్యకు కుట్ర పన్నడం తేలిగ్గా తీసుకోవలసిన విషయం కాదని కాంగ్రెసు ఆందోళన వ్యక్తంచేసింది. ఏ విషయంలోనైనా ప్రధానమంత్రి మౌనంగా ఉంటారని తనకు తెలుసునని,అలాగే కర్ణాటక పోలీసులు, భారత ఎన్నికల సంఘం కూడా మౌనంగా ఉంటాయని కూడా తెలుసునని కాంగ్రెస్ ప్రచార విభాగం అధినేత పవన్ ఖేరా వ్యాఖ్యానించారు. ఆ తర్వాత ఆడియో క్లిప్‌ను కాంగ్రెస్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

### రోడ్డు షోలో జనా'మోది'

కర్ణాటకలో మే 10న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ తరపున ప్రచారం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఉదయం నగరంలో 26 కిలోమీటర్ల రోడ్‌షో ప్రారంభించారు.

బెంగళూరు సౌత్‌లోని సోమేశ్వర్ భవన్ ఆర్‌బిఐ గ్రౌండ్ నుంచి మల్లేశ్వరంలోని సాంకీ ట్యాంక్ వరకు రోడ్‌షో దాదాపు మూడున్నర గంటల్లో కవర్ చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి.

శనివారం మోదీ రోడ్‌షో దక్షిణ, మధ్య బెంగళూరులోని కొన్ని ప్రాంతాల్లో నిర్వహించారు. అంటే దాదాపు డజను అసెంబ్లీ సెగ్మెంట్లను ఆ రోడ్డు షో తాకింది. ప్రధాని వెంట బెంగళూరు సౌత్ ఎంపీ తేజస్వీ సూర్య, బెంగళూరు సెంట్రల్ ఎంపీ పీసీ మోహన్ ఉన్నారు. రోడ్‌షో సజావుగా సాగేందుకు వీలుగా బారికేడ్ల ఏర్పాటు వంటి భారీ ఏర్పాట్లు చేశారు. రహదారికి ఇరువైపులా బీజేపీ జెండాలు కనిపించడంతో దూరం మొత్తం కాషాయ రంగుల సంద్రంలా కనిపించింది.

వేలాది మంది పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు కూడా కాషాయ శాలువాలు, టోపీలు ధరించి రోడ్డుషోలో పాల్గొన్నారు.

### ఏఎల్‌హెచ్ ధృవ్ నిలిపివేత

గురువారం జమ్మూ కశ్మీర్‌లో హెలికాప్టర్‌లలో ఒకటి కూలిపోవడంతో అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (ఏఎల్‌హెచ్) ధృవ్ విమానాల మొత్తాన్ని సైన్యం నిలిపివేసినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. గురువారం జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్‌లో ముగ్గురు వ్యక్తులతో కూడిన ఏఎల్‌హెచ్ ధ్రువ్ హార్డ్ ల్యాండింగ్ తర్వాత కూలిపోయింది. గత గురువారం జమ్మూ కశ్మీర్‌లో జరిగిన క్రాష్ తర్వాత ఆర్మీ ఏఎల్‌హెచ్ ధ్రువ్ ఫ్లీట్‌ను నేలమట్టం చేసింది. నేవీ, కోస్ట్ గార్డ్ ప్లాట్‌ఫారానికి సంబంధించి రెండు సారూప్య సంఘటనల తరువాత మార్చిలో వారి సంబంధిత ఏఎల్‌హెచ్ ధృవ్ విమానాలను నిలిపివేశారు. ముందుజాగ్రత్త చర్యగా %ూూ% ధ్రువ్ ఫ్లీట్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హెలికాప్టర్లలో ఒకటి గత గురువారం కూలిపోయిన నేపథ్యంలో అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (ఏఎల్‌హెచ్) ధృవ్ విమానాల మొత్తాన్ని సైన్యం నిలిపివేసినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. గురువారం జమ్మూ కశ్మీర్‌లోని కిష్త్వార్‌లో ముగ్గురు వ్యక్తులతో కూడిన ధ్రువ్ హార్డ్ ల్యాండింగ్ తర్వాత కూలిపోయింది. ఈ ఘటనలో ఓ టెక్నీషియన్ మృతి చెందగా, ఇద్దరు పైలట్లకు గాయాలయ్యాయి.

పరిశీలన ప్రక్రియలో క్లియర్ చేసిన హెలికాప్టర్లు ఇప్పుడు ఎగురుతున్నాయని ఒక మూలాధారం తెలిపింది. భారత వైమానిక దళం దాదాపు 70 ఏఎల్‌హెచ్ ధ్రువ్‌లో పనిచేస్తోంది.

### పాలకులకు వ్యతిరేకించి నిలవడం కష్టమే : వినేష్ ఫోగట్



రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన కొనసాగుతుండగా, తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న శక్తిమంతమైన వ్యక్తికి వ్యతిరేకంగా నిలబడటం చాలా కష్టమని భారత రెజ్లర్ వినేష్ ఫోగట్ అన్నాడు. డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలకు వ్యతిరేకంగా రెజ్లర్లు నిరంతరం నిరసనలు చేస్తున్నారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మీడియాతో ఒలింపియన్ వినేష్ మాట్లాడుతూ 'ఇంతకాలం తన అధికారాన్ని, పదవిని దుర్వినియోగం చేస్తున్న వ్యక్తిని ఎదిరించడం చాలా కష్టమని వ్యాఖ్యానించారు. జంతర్ మంతర్‌లో తమ నిరసనను ప్రారంభించే ముందు రెజ్లర్లు మొదటిసారిగా ఒక అధికారిని కలిశారని వెల్లడించారు. కానీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.

### పవార్ వెనక్కి: రాజీనామా ఉపసంహరణ



సీనియర్ రాజకీయ నాయకుడు శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్ష పదవికి రాజీనామాను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించుకోవడం కమిటీ నిర్ణయానుసారం తీసుకున్నానని తెలిపారు. ఆయన ఉపసంహరణ వెనుక దేశంలోని ప్రతిపక్ష నాయకుల అభ్యర్థనకు ప్రతిస్పందనగా కూడా ఉంది. శరద్ పవార్ పై అజిత్ పవార్ తిరుగుబాటు ఎగురవేసి పార్టీలో చీలిక తీసుకొచ్చి బీజేపీతో కలిసి తన నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు సంసిద్ధులయ్యారని వార్తలు వచ్చిన నేపథ్యంలో పవార్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఆ రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవలసిందిగా పార్టీ కమిటీ వినతి మేరకు ఆయన ఉపసంహరించుకున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

కొవిడ్-19 ఇకపై ప్రపంచ విపత్తు కాదు. ప్రపంచ విపత్తుగా పరిగణించేంతటి స్థాయిలో దాని ప్రభావం లేదు. అయితే మహమ్మారి పూర్తిగా అంతం కాలేదు. అది ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి ముప్పుగా ఉంది. దాని బారినపడి ప్రతివారం వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. - టెడ్రోస్ అధనోమ్



# జోరుగా పోరు: సౌదీలో సంధి చర్చలు

**సూడాన్‌లో రాజీ చర్చల దాగుడుమూతలు**

**11న ఐరాస ప్రత్యేక సమావేశం**

**ఇప్పటివరకు 700 మంది మృతి**

**నాలుగున్నర లక్షల మంది జనం పొరుగుదేశాలకు!**

సూడాన్‌లో రాజీ చర్చలు. సంధి ప్రయత్నాల అంశంలో రోజుకో మాట. పూటకో ప్రతిపాదన వినవస్తుండడంతో శాంతిమార్గం దాగుడుమూతలు ఆడుతోంది. ఒక పక్క ఇద్దరు జనరల్స్ మధ్య పోరు ఉధృతంగా ఉండటంతో సూడాన్ సైన్యం సంధి చర్చల కోసం రాయబారుల ప్రతినిధి బృందాన్ని సౌదీ అరేబియాకు పంపించింది. ఖార్టూమ్ నార్త్‌లో పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్, సైన్యం మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఖార్టూమ్‌లో వైమానిక దాడులు, తుపాకీ కాల్పులు కొనసాగుతున్నాయి. పరిస్థితిని చక్కదిద్ది దేశంలో శాంతి స్థాపనకు, యుద్ధపూరిత దేశంలో ప్రాణనష్టాన్ని నివారించేందుకు అమెరికా, సౌదీ అరేబియా కాల్పుల విరమణ ఒప్పందం కోసం కృషిచేసేందుకు సంయుక్తంగా ముందుకు వచ్చాయి. దీంతో సౌదీలోని



జెడ్డాకు ప్రతినిధి బృందాన్ని పంపినట్లు సూడాన్ సైన్యం ప్రకటించింది. అయితే, సైన్యం, ప్రత్యర్థి పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్‌ఎస్‌ఎఫ్) రెండు మానవతా వాదంతో  కాల్పుల విరమణకు అంగీకరిస్తామని విస్పష్టంగా ప్రకటించాయి. అంటే సౌదీలో జరిగే చర్చలు సంఘర్షణకు ముగింపునిచ్చేవి కావని స్పష్టమవుతోంది. ఆ ఉద్దేశంతోనే రాయబార బృందాన్ని జెడ్డాకు సైన్యం పంపించింది. ఉమ్మడి దౌరవ సూడాన్‌లో ఉద్రిక్త స్థాయిలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందని సౌదీ విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. చర్చల కోసం ఆర్‌ఎస్‌ఎఫ్ ప్రతినిధి బృందాన్ని కూడా పంపుతుందని పారామిలటరీ అధికారిని ఉటంకిస్తూ అసోసియేటెడ్ ప్రెస్ వార్తా సంస్థ నివేదించింది. సూడానీస్ సైన్యం ప్రతినిధి బృందంలో ముగ్గురు సైనికాధికారులుండగా, వారిలో ఒకరు జనరల్, మరొకరు రాయబారి ఉన్నారు. అయితే శుక్రవారం పరిస్థితిని గమనిస్తే శాశ్వత కాల్పుల విరమణకు ప్రయత్నించినప్పటికీ తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించలేదు. ఏప్రిల్ 15న ప్రత్యర్థి భద్రతా బలగాల మధ్య పోరు చెలరేగినప్పటి నుంచి పలు విరమణలకు అంగీకరించారు. కానీ ఏదీ గౌరవించబడలేదు.

సాయుధ సంఘర్షణల్లో ఇప్పటివరకు దాదాపు 700 మంది మరణించారు. వారిలో ఎక్కువ మంది ఖార్టూమ్, పశ్చిమ డార్ఫర్ ప్రాంతానికి చెందినవారు. మే 11న సూడాన్ పరిస్థితిపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఐరాస మానవ హక్కుల మండలి తెలిపింది. దీనికి 52 దేశాలు ఇప్పటివరకు మద్దతు ఇచ్చాయి. కౌన్సిల్ తెలిపింది. దేశం నుంచి ఇంతవరకు నాలుగున్నర లక్షల మంది ప్రాణభయంతో సురక్షిత ప్రాంతాలకు పారిపోయారు.

## వాగ్నర్ ఫోర్స్ వెనక్కెళ్లదు

**బఖ్ముట్ నుంచి మేం వైదొలగం: ఉక్రెయిన్ వెల్లడి**



ఉక్రెయిన్ నగరమైన బఖ్ముట్ నుంచి వాగ్నర్ ఫోర్స్ ఉపసంహరణపై అధికారికంగా రష్యా నుండి ఎటువంటి సమాచారం లేదని ఉక్రెయిన్ తెలిపింది. అందువల్ల రష్యాకు చెందిన కిరాయి సైనికులు వాగ్నెర్ దళ అధిపతి చేసిన ప్రతిపాదనను పట్టించుకోవడం లేదని, తమ బఖ్ముట్‌లోని తమ సైన్యం స్థానాలను ఉపసంహరించే ప్రసక్తే లేదని స్పష్టంచేసింది. మే 9న (వచ్చే మంగళవారం) రెండో ప్రపంచ యుద్ధంలో రష్యా సోవియట్ యూనియన్ విజయాన్ని గుర్తింపుగా బఖ్ముట్‌లో వాగ్నెర్ యోధుల బలగాలను పెంచుతోందని ఉక్రెయిన్ సైన్యం శుక్రవారం తెలిపింది. వాగ్నెర్ ఫైటర్లు బఖ్ముట్ దిశకు వెళ్తున్నారని ఉక్రెయిన్ డిప్యూటీ డిఫెన్స్ మినిస్టర్ హన్నా మలియార్ ఉక్రెయిన్ టెలివిజన్‌లో అన్నారు. తన మనుషులను మందుగుండు సామగ్రి కోసమే కాకుండా ఆకలితో అలమటించిందని, అందువల్ల తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటామని  రష్యా రక్షణ మంత్రిత్వ శాఖకు ఒక వీడియో ప్రకటనలో వాగ్నెర్ బాస్ యెవ్జెనీ ప్రిగోజిన్ తెలిపారు. బఖ్ముట్‌లో ప్రస్తుతం తామున్న స్థానాలను మే 10 నాటికి  రష్యన్ సైన్యం ఆక్రమిస్తుందని ఆశిస్తున్నానని చెప్పారు. మాస్కో విక్టరీ డే పరేడ్‌ను నిర్వహించినప్పుడు వాగ్నెర్ నగరాన్ని స్వాధీనం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న తేదీ మే 9 అని తెలిసినప్పటికీ బ్యూరోక్రాట్లు సరఫరాలను నిలిపివేసినట్లు ప్రకటన పేర్కొంది.

### కోవిడ్-19 ప్రమాదాలు పొంచే ఉన్నాయి : చైనా

కోవిడ్-19 కోసం ప్రపంచ అత్యవసర స్థితికి డబ్ల్యుహెచ్ఓ ముగింపు ప్రకటించినప్పటికీ వైరస్ పర్యవేక్షణను కొనసాగించాలని చైనా యోచిస్తోంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కోవిడ్-19 కోసం గ్లోబల్ ఎమర్జెన్సీ స్థితికి ముగింపు ప్రకటించినప్పటికీ, వైరస్ హానికరంగా ఉందని, అధిక-ప్రమాద సమూహాల్లో టీకాలు వేసేటప్పుడు చైనా దానిని పర్యవేక్షిస్తుందని చైనా ఉన్నత ఆరోగ్య అధికారి తెలిపారు. కోవిడ్ మహమ్మారికి సంబంధించి అత్యధిక స్థాయి హెచ్చరికలు శుక్రవారంతో ముగిశాయి. అయితే దాని ప్రభావం పూర్తిగా తొలగిపోలేదని చైనా అధికారి అభిప్రాయపడ్డారు.

### యుఎన్ సిబ్బందికి వర్క్ ఫ్రమ్ హోమ్

**ఆఫ్ఘన్‌లో మహిళా నిషేధం ప్రభావం**

ఆఫ్ఘనిస్తాన్‌లో ఐక్యరాజ్య సమితికి మహిళలపై తాలిబన్ ప్రభుత్వం నిషేధం విధించిన నేపథ్యంలో ఆఫ్ఘన్‌లోని సిబ్బంది వచ్చే నెల ఐదో తేదీవరకు ఇంటి నుంచి పనిచేసేందుకు ఐక్యరాజ్య సమితి అనుమతి నిచ్చింది. ఐక్యరాజ్యసమితికి చెందిన దాదాపు 3,300 మంది ఆఫ్ఘన్ సిబ్బంది ఉన్నారు. వీరిలో 400 మంది మహిళలున్నారు. అయితే దేశంలోని 600 మంది అంతర్జాతీయ సిబ్బంది నిషేధం వల్ల ప్రభావితం కాలేదు. యుఎన్ తన కార్యకలాపాలను సమీక్షించి మే 5 వరకు ఆఫ్ఘన్ సిబ్బందిని ఇంట్లో ఉంచుతామని తెలిపింది.

## ఇది జాతి గర్వించదగిన క్షణం' : రిషి సునాక్

బహుళ విశ్వాస పట్టాభిషేకాన్ని జాతి గర్వించదగిన క్షణమని యుకె ప్రధానమంత్రి రిషి సునాక్ హర్షం ప్రకటించారు. పట్టాభిషేకం కేవలం దృశ్యం మాత్రమే కాదని, చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు గర్వకారణమని ఆయన నొక్కి చెప్పారు. కింగ్ చార్లెస్ xxx పట్టాభిషేక వేడుకల సందర్భంగా సునాక్ ప్రత్యేక సందేశాన్ని అందించారు. వెయ్యి సంవత్సరాలకు పైగా జరిగిన మతపరమైన వేడుకలో అన్ని విశ్వాసాలు పోషించాల్సిన ప్రధాన పాత్రను హైలైట్ చేశారు. భారత సంతతికి చెందిన నాయకుడు, 10 డౌనింగ్ స్ట్రీట్‌లో మొట్టమొదటి హిందూ బాధ్యతలు



చేపట్టిన వ్యక్తి శనివారం వెస్ట్‌మినిస్టర్ అబ్బేలో జరిగే వేడుకలో చురుకైన పాత్ర పోషిస్తారు. యుకె ప్రధాన మంత్రుల ఇటీవలి సంప్రదాయానికి అనుగుణంగా బైబిల్ బుక్ ఆఫ్ కొలోస్సియన్స్ చదివారు.

## కాపిటల్ దాడి కేసు: ఒకరికి 14 ఏళ్ల జైలు

అమెరికాలోని కాపిటల్ దాడి సమయంలో పోలీసు అధికారులపై పెప్పర్ స్ప్రే చేసి, కుర్చీతో దాడి చేసిన పీటర్ స్క్వార్ట్ అనే వ్యక్తికి 14 సంవత్సరా జైలు శిక్ష విధించారు. అతనికి సుదీర్ఘ నేరచరిత్ర ఉందని రుజువైంది. ప్రాసిక్యూటర్లు స్క్వార్ట్ అనే వెల్డర్‌కు 24 సంవత్సరాల 6 నెలల జైలు శిక్షను సిఫార్సు చేశారు. యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి అమిత్ మెహతా స్క్వార్ట్‌కి 14 ఏళ్ల రెండు నెలల జైలు శిక్ష విధించారు, ఆ తర్వాత మూడు సంవత్సరాల పర్యవేక్షణలో విడుదల చేశారు. స్క్వార్ట్ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకి అని మెహతా అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ చూడని అల్లకల్లోలం, గందరగోళంలో పాల్గొన్నాడని చెప్పారు.

### వెనిజులా చమురు సంస్థ లూటీ:అమెరికాపై వెనిజులా ఆరోపణ

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో గురువారం నిప్పులు చెరిగారు. బైడెన్ ప్రభుత్వం కారకాస్‌కు చెందిన అత్యంత విలువైన చమురు శుద్ధి సంస్థను దోపిడీ చేసిందని మదురో తీవ్రంగా ఆరోపించారు. వెనిజులా రాష్ట్ర చమురు సంస్థ పీడీవీఎస్ఏ అనుబంధ సంస్థ అయిన సిట్గో వాటాలను దాని రుణదాతలను చెల్లించడానికి విక్రయించవచ్చని యుఎస్‌లోని డెలావేర్‌లోని ఒక న్యాయస్థానం తీర్పునిచ్చింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

“ వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు. హెూటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.



# వేసవిలో టూర్లు ప్లాన్ చేస్తున్నారా..



సెలవులొచ్చాయి. ఎండలు దంచి కొడుతున్నాయి. ఎన్ని ఎండలుంటే ఏంటి సమ్మర్ టూర్లు వేయకపోతే మనసు ప్రశాంతంగా ఉండదు కదా!పర్లేదు. వేసవిలో ప్రయాణం చేయాలనుకునే వాళ్లు ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. ప్రయాణమే కదా ఎంజాయ్ చేస్తే పర్లేదు. ఎండలే కదా అని నిర్లక్ష్యం చేయకండి. జాగ్రత్త పడకపోతే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వడదెబ్బ తగిలి మంచానికెక్కాల్సి వస్తుంది. వేసవిలో దాహం ఎక్కువే అవుతుంది.కాకున్నా సరే నీళ్లు ఎంత ఎక్కువ తాగితే అంతమంచిది. ఇది చాలా ముఖ్యం. నీళ్లు ప్రయాణపు అలసట నుంచి దూరం చేయడమే కాకుండా శరీరాన్ని వాతావరణపు మార్పులు తట్టుకునేలా చేయగలవు. ప్రయాణమంటేనే చిరుతిండ్లు అంటారు చాలామంది. అది సహజం కూడా. కానీ ఇక్కడే జాగ్రత్తగా ఉండాలి. అసలే ఎండాకాలం ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి. నీటిశాతం ఎక్కువగా ఉన్న పండ్లను, కాయలను తీసుకోవాలి. ముఖ్యంగా పుచ్చకాయ, కీరదోస వంటివాటిని ఎంత ఎక్కువ తీసుకుంటే అంతలాభం. ఎండలకు చర్మం మండిపోతుంది. దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రయాణాలేంటో కానీ చర్మం పాడైపోయి ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎండలో వెళ్లే ముందు చర్మానికి సన్‌స్క్రీన్, లోషన్ వంటివి రుద్దుకోవడం మరిచిపోవద్దు. అవి మీ చర్మాన్ని కాపాడుతాయి. సెలవులు ఉన్నప్పుడు బాగా నిద్రపోవాలనుకుంటాం. కానీ తిరిగి అలిసిపోతాం. కొత్త ప్రదేశాల్లో నిద్రకూడా పట్టదు. కానీ నిద్ర అవసరం. చాలాముఖ్యం కూడా. బాగా నిద్రపోయి శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వండి. సుదూర ప్రయాణాలను సురక్షితంగా చేసి ఈ సమ్మర్‌ని ఎంజాయ్ చేయండి

టూరిజం



## జూలై 1 నుంచి టూర్ విదేశీ ప్యాకేజీలు భారం

విదేశీ పర్యటనకు ప్లాన్ చేస్తున్నారా?.. అయితే మరింత సొమ్ముతో రెడీ అవ్వండి. ఈ జూలై 1 నుంచి ఫారిన్ టూర్ ప్యాకేజీల బుకింగ్‌కు మీరు ఇంకింత చెల్లించాల్సి ఉంటుంది మరి. లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీం (ఎల్ఆర్ఎస్) కింద ఫారిన్ రెమిటెన్సుల కోసం మూలం వద్ద పన్ను వసూలు (టీసీఎస్) రేటును బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం పెంచింది. ఏకంగా 20 శాతానికి తీసుకెళ్లింది. ప్రస్తుతం ఇది 5 శాతమే. దీంతో విద్య, వైద్య అవసరాల నిమిత్తం కాకుండా విదేశాలకు వెళ్లేవారు 15 శాతం అదనంగా టీసీఎస్‌ను చెల్లించాల్సి వస్తున్నది. జూలై మొదలు ఎవరైనా ట్రావెల్ ఏజెంట్ నుంచి విదేశీ టూర్ ప్యాకేజీని మీరు కొన్నట్లైతే 20 శాతం టీసీఎస్ తప్పదు. చివరకు మీ విదేశీయానం కోసం ఓ ఆథరైజ్డ్ డీలర్ నుంచి వ్యక్తిగతంగా ఫారిన్ కరెన్సీని కొన్నప్పటికీ అదనపు టీసీఎస్ భారాన్ని మోయాల్సిందే. ఉదాహరణకు యూరప్‌కు వెళ్లాలనుకునే ఓ కుటుంబం ప్యాకేజీ ధర రూ.10 లక్షలుగా ఉందనుకుంటే.. ట్రావెల్ ఏజెంట్‌కు ఇప్పుడైతే రూ.10.5 లక్షలిస్తే సరిపోతుంది. జూలై 1 నుంచి రూ.12 లక్షలు ఇవ్వాల్సి ఉంటుంది. జీఎస్టీ, ఇతరత్రా చార్జీలు ఉండనే ఉంటాయి. ఇక ట్రావెల్ ఏజెంట్ మీ పాన్ నెంబర్ కిందే ఈ టీసీఎస్ సొమ్మును డిపాజిట్ చేస్తారు. టూర్ ప్యాకేజీలో భాగంగా కాకుండా మీ విదేశీ విమాన టిక్కెట్లును ట్రావెల్ ఏజెంట్లతో సంబంధం లేకుండా మీరే సొంతంగా బుక్ చేసుకుంటే మాత్రం టీసీఎస్ వర్తించదు. అలాగే పూర్తి టూర్ ప్యాకేజీకి బదులుగా విమాన టిక్కెట్లు, హెూటల్స్, సైట్‌సీయింగ్ వంటి వాటి బుకింగ్స్‌ను వేర్వేరుగా చేసుకోవడం వల్ల కూడా టీసీఎస్ భారాన్ని తప్పించుకోవచ్చు. ఇక హెూటల్ బుకింగ్ తదితర చెల్లింపుల కోసం మీ క్రెడిట్ కార్డును వాడుకోవడం ఉత్తమం.



## అతితక్కువ ఉష్ణోగ్రత ఉన్న అస్తానా, కజకిస్థాన్

అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగి ఉన్న నగరాల్లో ఇదొకటి. శీతాకాలంలో మైనస్ 30నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఎనిమిది లక్షల మంది నివాసముంటారు ఇక్కడ. నవంబర్ నుంచి ఏప్రిల్ వరకు ఈ నగరంలో ఉన్న నదిలో నీరు గడ్డకట్టిపోతుంది. ప్రయాణాలు సాగవు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఎన్టీఆర్30 సినిమా లుక్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా విడుదలవుతుందనే ఆశతో ఉన్నారు అభిమానులు. అందుకు తగ్గట్టే చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. లుక్ కోసమే ఎన్టీఆర్ ప్రత్యేకంగా ఓ ఫొటో షూట్‌లో పాల్గొన్నట్టు తెలుస్తోంది.




ఎన్టీఆర్30 సినిమా 2024 ఏప్రిల్ 5న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ఛాలెంజింగ్ రోల్‌లో సాయిపల్లవి

దాదాపు ఏడాది కాలంగా సినిమాలకు బ్రేక్ నిచ్చింది అగ్ర కథానాయిక సాయిపల్లవి. ఆమె శివకార్తికేయన్ సరసన నటిస్తున్న తాజా తమిళ చిత్రం గురువారం కశ్మీర్‌లో ప్రారంభమైంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నారు. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, సోని పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ పతాకాలపై అగ్ర నటుడు కమల్‌హాసన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'దేశభక్తి ప్రధాన కథ ఇది. నాయకానాయికల పాత్రలు వైవిధ్యంగా ఉంటాయి. సాయిపల్లవి ఛాలెంజింగ్ రోల్‌లో కనిపిస్తుంది. కశ్మీర్‌లో రెండు నెలలు షూటింగ్ జరుపుతాం' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సి.హెచ్.సాయి. సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, రచన- దర్శకత్వం: రాజ్ కుమార్ పెరియసామి.



## సామ్ మంచి మనిషి : నాగ చైతన్య

తన మాజీ భార్య, టాలీవుడ్ స్టార్ నటి సమంత మంచి మనసున్న వ్యక్తి అని నటుడు అక్కినేని నాగచైతన్య అన్నారు. విడాకుల అనంతరం సామ్ గురించి మొదటిసారి మాట్లాడారు. సామ్ ఎప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నాగచైతన్య తన తదుపరి చిత్రం 'కస్టడీ' ప్రమోషన్స్‌లో బిజీగా ఉంటున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా పలు ఛానళ్లకు వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాగచైతన్య.. సమంతతో విడాకుల గురించి ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. 'సమంత మంచి మనసున్న వ్యక్తి. ఎప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా. సోషల్ మీడియాలో వచ్చిన వదంతుల వల్లే మా మధ్య పరిస్థితులు ఇబ్బందికరంగా మారాయి. ఒకరిపై ఒకరికి గౌరవం లేటన్లు ప్రజల్లోకి వెళ్లింది. నాకు బాధ కలిగించిన విషయం అదే' అంటూ చెప్పుకొచ్చారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కేఎల్ రాహుల్ దూరం

అనుకున్నట్లే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు కేఎల్ రాహుల్ దూరం కానున్నాడు. రాహులే స్వయంగా ఈ విషయాన్ని శుక్రవారం ప్రకటించాడు. ఐపీఎల్- 16లో సోమవారం ఆర్సీబీతో మ్యాచ్‌లో తొడ గాయానికి గురైన లఖ్‌నవూ కెప్టెన్ రాహుల్.. ఈ సీజన్‌లో మిగతా మ్యాచ్‌లకూ దూరమైన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో డబ్ల్యూటీసీ ఫైనల్ వచ్చే నెల 7న లండన్‌లోని ఓవల్‌లో ఆరంభమవుతుంది.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| గుజరాత్ x లఖ్‌నవూ<br>అహ్మదాబాద్-మ.3.30 | రాజస్థాన్ x హైదరాబాద్<br>జైపూర్ - రా.7.30 |

## టీమిండియా హెడ్ కోచ్‌గా ధోనీ!



ఐపీఎల్ 2023లో భాగంగా ఇవ్వాళ చెన్నై సూపర్ కింగ్స్- ముంబై ఇండియన్స్ తలపడనున్నాయి. చెన్నై చెపాక్‌లోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈ మధ్యాహ్నం 3:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. ఇప్పటివరకు ఈ రెండు జట్లు తొలి రౌండ్‌లో పోటీ పడ్డాయి. ఆ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో పరాజయాన్ని చవి చూసింది రోహిత్ సేన. ఇప్పుడీ ఓటమికి ప్రతీకారాన్ని తీర్చుకోవాలని భావిస్తోంది. ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సారథ్యాన్ని వహిస్తోన్న ఐపీఎల్ మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్స్ ఢీ కొట్టబోతోన్న నేపథ్యంలో ఈ మ్యాచ్‌పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. వర్షం వల్ల లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌ను పక్కనపెడిత ఇప్పటివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటివరకు 10 మ్యాచ్‌లల్లో అయిదు విజయాలను సాధించింది. మొత్తం 11 పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. తాను సారథ్యాన్ని వహిస్తోన్న చెన్నై సూపర్ కింగ్స్ జట్టును ఐపీఎల్‌లో సెకెండ్ మోస్ట్ సక్సెస్‌ఫుల్‌గా నిలిచిన ఎంఎస్ ధోనీకి- మున్ముందు మరిన్ని కీలక బాధ్యతలు దక్కే అవకాశాలు లేకపోలేదు. అతణ్ని టీమిండియా హెడ్ కోచ్‌గా నియమించే అవకాశాలను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ పరిశీలిస్తోందనే వార్తలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఐపీఎల్ నుంచి కూడా రిటైర్ అయిన తరువాత ధోనీకి ఈ బాధ్యతలను అప్పగించే అవకాశాలు లేకపోలేదు. ఇదే విషయాన్ని తాజాగా టీమిండియా మాజీ బ్యాటర్ సునీల్ గవాస్కర్ ధృవీకరించారు. టీమిండియా హెడ్ కోచ్‌గా ధోనీని నియమించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా బీసీసీఐ త్వరలోనే ఓ నిర్ణయాన్ని తీసుకోవచ్చని చెప్పారు. ధోనీకి హెడ్ కోచ్ బాధ్యతలను బీసీసీఐ అప్పగిస్తుందనే విషయాన్ని తాను బలంగా నమ్ముతున్నానని తేల్చి చెప్పారు. పూర్తిస్థాయిలో క్రికెట్ నుంచి తప్పుకొన్న తరువాత ధోనీకి బీసీసీఐలో కీలకమైన అసైన్‌మెంట్ దక్కుతుందని సునీల్ గవాస్కర్ చెప్పారు. ఆ అసైన్‌మెంట్- సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ కావొచ్చు, టీమ్‌కు హెడ్ కోచ్ కావొచ్చు, లేదా కోచింగ్ స్టాఫ్ హెడ్ కావొచ్చని వ్యాఖ్యానించారు. వచ్చే రెండు లేదా మూడు సంవత్సరాల్లో బీసీసీఐలో ధోనీ కీలక పాత్ర పోషించడం ఖాయమని తాను నమ్ముతున్నానని స్పష్టం చేశారాయన. అతని విలువైన సూచనలు, సలహాలు, నాయకత్వ పటిమ.. భారత్‌లో వర్ధమాన క్రికెటర్లకు ఉజ్వల భవిష్యత్‌ను చూపుతాయని, టీమిండియా ఆధిపత్యాన్ని సుస్థిరం చేస్తుందని సునీల్ గవాస్కర్ అన్నారు. ఇదివరకు టీమిండియాకు మెంటార్‌గా సేవలను అందించాడు ఎంఎస్ ధోనీ. తన ఫస్ట్ టాస్క్‌లో విఫలం అయ్యాడు కూడా. టీ20 వరల్డ్ కప్ 2021ను ఆడిన భారత జట్టుకు మెంటార్‌గా పని చేశాడు. జట్టును సెమీ ఫైనల్స్ వరకు కూడా తీసుకెళ్లలేకపోయాడు.